కర్నూలు | నంద్యాల
వార్త
4 నవంబర్ , 2024 సోమవారం పేజీలు 4

# ప్రజల ఆశాలు నెరవేర్చడానికి అందరం కలిసి కట్టుగా శ్రమిద్దాం-బిసి.





**నంద్యాల,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి**
మనపై నమ్మకముతో రాష్ట్రంలోని ప్రజలు బారీ విజయాన్ని మనకు కట్టబెట్టారు వారు ఎన్నో అశలతో మనకు అదికారము ఇచ్చారు వారి అశలను నేరవేర్చడానికి అందరము కలిసి కట్టుగా శ్రమిద్దామని రాష్ట రోడ్డు భవనాల శాఖ మంత్రి,అన్నయ్య జిల్లా ఇంచార్జి మంత్రి అయిన బిసి జనార్ధనరెడ్డి పిలుపు నిచ్చారు. అన్నమయ్య జిల్లా ఇంచార్జి మంత్రిగా నియమించిన పిదప మొదటి సారిగా మంత్రి అన్నమయ జిల్లాకు అదివారము ఉదయం వెల్లారు అక్కడ అయనకు ప్రజా ప్రతినిదులు, కలెక్టరు, యస్పిలనుండి ఘన స్వాగతము లబించింది. అనంతరము కాసేపు జిలా ్ల అథిది గృహములో అయన అదికారులతో, పాటు అక్కడి ప్రజా ప్రతినిదులతో సమీక్ష నిర్వహించారు అనంతము కలెక్టరేట్‌లో అమన జిల్లా సమీక్షలో పాల్గొన్నారు ఈసందర్బము మంత్రి బిసి మాట్లాడుతూ మన మీద ప్రజలు పెట్టుకున్న అశలను వమ్ము చేయకుండా వారి అభ్యున్నతి కోసం నిరంతరము శ్రమిద్దామనిఒ పిలుపు నిచ్చారు అలాగే గు ంతలు లేని జిల్లాగా తమారు చేయాలని కోరారు.

# కల్తీ నెయ్యిపై.. పోలీసు పంజా..!

: సంచలన సీఐ సుబ్రహ్మణ్యం
: కల్తీ నెయ్యికి అడ్డాగా.. కోళ్లబావాపురం ?



ప్రపంచమంతా ప్రకంపనలకు అతిరథమహారథుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించింది ఇటీవల వెలుగులోకి వచ్చిన కల్తీ నెయ్యి బాగోతం. సృష్టికి ప్రతిసృష్టికి మూల కారకుడు బ్రహ్మశ్రీ విశ్వామిత్రుడు, అలాగే ప్రతి వస్తువుకు ప్రత్యామ్నాయంగా మరో వస్తువు సృష్టించబడింది. అది సృష్టించబడకుంటే అది సృష్టించేలా తయారు చేసే మేధావులు ఉన్నారు. కాగా కల్తీ నెయ్యి ఎంత వరకు పాకిందంటే ఆపద్బాంధవుడు, అనాథ రక్షకుడు, పిలిస్తే పలికే ఆ ఏడు కొండలస్వామి భక్తులకు ప్రీతిపాత్రమైన లడ్డూ తయారీలో ఉపయోగించే అత్యంత ముఖ్యమైనది శ్రేష్టమైన నెయ్యికి బదులుగా కల్తీ నెయ్యి ఉపయోగించారంటే గోవిందా.. ఇక ఎవ్వరికి చెప్పుకోవాలి !

2లో



**నందికొట్కూరుటౌన్, నవంబర్ 3, ప్రభాతవార్త :**
తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడుతు న్నారనే విషయం బయటకు రావడంతో అందరి దృష్టి నెయ్యి వాడకంపై పడింది. అసలు కల్తీ నెయ్యి ఎలా తయారు చేస్తారు, ఎక్కడ తయారు చేస్తారు అనే చర్చ మాటల వరకే పరిమితమైంది. మరి ఎక్కడా కల్తీ నెయ్యి వ్యవహారంపై దాడులు జరిగిన సంఘటనలు తక్కువే. అయితే కల్తీ నెయ్యిపై ప్రత్యేక నిఘా పెట్టిన పోలీసు అధికారి సంచలనాలకు పెట్టింది పేరు. గతంలో ఎన్నో మొండి కేసుల రికవరీలకు సాక్ష్యంగా నిలిచిన సంచలన సీఐ....

# పరోక్ష వడ్డింపు.. అదనపు విద్యుత్ చార్జీల మేళయింపు..!

- ఏపీఈఆర్‌సీకి కూటమి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్..
- గృహ వినియోగదారులపై నెలకు జిల్లాలో రూ.15 కోట్ల భారం..
- సర్దుబాటు చార్జీల రూపంలో బాదుడు..
- యూనిట్‌పై రూ.1.21పైసలు అదనపు వడ్డింపు..




- ఇంత వరకు గృహ వినియోగదారునికి నెలకు 30 యూనిట్లలోపు వరకు యూనిట్‌కు రూ.1.90పైసలు వసూలు చేస్తున్నారు.. తాజాగాఇంధన సర్దుబాటు ఛార్జీలతో కలిపి ఇదే యూనిట్‌కు కనిష్టంగా రూ.3.20 వరకు వసూలు చేయనున్నట్లు తెలుస్తోంది..

"మూలిగే నక్కపై తాటికాయ పడినట్లు చందంగా ఇప్పటికే పెరిగిన నిత్యావసరాలతో సతమతమవుతున్న ప్రజలకు విద్యుత్ ఛార్జీల రూపంలో మరోపిడుగు పడనుంది..పేద మధ్య తరగతి ప్రజల నడ్డి విరిచేందుకు మరోసారి విద్యుత్ సంస్థలు సిద్ధమయ్యాయి.. ప్రస్తుతం వసూలు చేస్తున్నవిద్యుత్ చార్జీలపై యూనిట్‌కు అదనంగా రూ.1.21పైసలు పెంచాలని నిర్ణయించాయి..ఆ మేరకు ర్టాష్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది..విద్యుత్ టారీఫ్‌తో సంబందం లేకుండా శ్లాబ్ రేట్లతో అసలే సంబందం లేకుండా ఎవరు ఎన్ని యూనిట్లు విద్యుత్ వాడుకున్నారనేది కూడా సంస్థలకు అక్కరలేదు..కానీ వినియోగదారుడు ఎన్ని యూనిట్లు వాడుకుంటే అన్ని యూనిట్లకు శ్లాబ్ రేట్ ప్రకారం బిల్లు చెల్లించడంతో పాటు ప్రతి యూనిట్‌కు అదనంగా మరికొంత చెల్లించాలి"..

**కోసిగి, నవంబరు 3, ప్రభాతవార్త**
విద్యుత్ చార్జీలు పెంచడం లేదంటూనే వినియోగదారులను ప్రభుత్వాలు దొంగదెబ్బ తీస్తున్నాయి.. పరోక్ష వడ్డింపులతో సామాన్యుల నడ్డి విరుస్తున్నాయి..దీంతో విద్యుత్ బిల్లులు చూస్తూనే ఒషాక్ కొడుతోంది..పేదలు, మధ్య తరగతి ప్రజలు చార్జీల బాదుడు తీవ్రతకు హడలి పోతున్నారు.. ఎడాపెడా వేస్తున్న సర్దుబాటు ఛార్జీలు తీవ్ర భారంగా మారాయి.. గత వైకాపా ప్రభుత్వంలో ఒకేసారి మూడు సర్దుబాటు ఛార్జీలను వినియోగదారులపై భారం వేసింది.. పెరుగుతున్న నిత్యావసరాల ధరలకు తోడు, విద్యుత్ బిల్లులు ప్రజలను మరింతక్రుంగదీస్తున్నాయి..ఎప్పుడో వచ్చిన నష్టాలను బూచిగా చూపి ఇప్పుడు సర్దుబాటు ఛార్జీల పేరిట ప్రజల నుంచి రాబడుతున్నారు.. ఎన్నికలసమయం లో విద్యుత్ చార్జీలు పెంచమంటూ కూటమి నేతలు ప్రజలకు భరోసా కల్పించారు.. అయితే ఇప్పుడు సర్దుబాటు పేరుతో విద్యుత్‌చార్జీలు పెంచేందుకు చర్యలు తీసుకోవడంతో ప్రజల్లో ఆందోళన నెలకుంది.. సర్దుబాటు పేరుతో విద్యుత్ ఛార్జీల పెంపుకు రంగం సిద్ధమయ్యింది..ఇంధన విద్యుత్ కొనుగోలు ఖర్చు సర్దుబాటు చార్జీల పేరిట వినియోగదారుల నుంచి మరో 15 నెలల పాటు అదనపువసూలు చేసుకునేలా కూటమి ప్రభుత్వం విద్యుత్ నియంత్రణ మండలి(ఏపీఈఆర్‌సి)కి అనుమతి ఇచ్చింది.. దీంతో సామాన్యుడికిప్రతి నెల విద్యుత్ చార్జీల షాక్ తగలనుంది..కానీ ఇంధన విద్యుత్ కొనుగోలు ఖర్చును ప్రభుత్వమే భరిస్తే ఛార్జీల పెంపు ఉండదనిపలువురు నిపుణులు తెలుపుతున్నారు..

**గత ప్రభుత్వం తప్పిదాలు..**
**నేడు ప్రజలపై పెను భారాలు:**
2022-2023లో వినియోగించిన విద్యుత్‌కు సంబందించి ఈ నవంబరు నుంచి 2026 జనవరి వరకు సర్దుబాటు చేయనున్నారు.. ఇందులో భాగంగానే ఈ ఛార్జీలను పెంచినట్లు తెలుస్తోంది.. ఈ క్రమంలోనే గరిష్టంగా యూనిట్‌కు రూ.1.21 వరకు విద్యుత్ చార్జీలుపెరిగే అవకాశాలున్నాయి..రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన ఐదు నెలల్లోనే ఇలా సర్దుబాటు ఛార్జీల రూపంలో ప్రజలపై భారం మోపడంతో సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.. కాగా విద్యుత్ చార్జీలు పెంచబోమంటూ ఎని ్నకల ముందు ఇచ్చిన హామీ తుంగలో తొక్కింది..

• వివరాలు 2లో



## కార్తిక శోభతో..
# కళకళాడిన శ్రీశైలక్షేత్రం..!

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్03,ప్రభాతవార్త**
అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో ఆదివారంనాడు కార్తికశోభతో కళకళలాడింది.కార్తికమాసం కావడంతో సెలవు రోజు కావడంతో భక్తులు పెద్ద సంఖ్యాలో తరలిరావడంతో పురవీదులు,అలయ క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి.ఎక్కడ జనసందోహంతో శ్రీశైలం కళకళాలా డింది. భక్తులకు వసతి,మంచినీటి సరఫరా,సౌకర్యవంతమైన దర్శనం, పారిశుధ్యం, సోమవారాలలో,లక్షదీపోత్స వం,పుష్కరిణి హరతి,కార్తికపౌర్ణమి రోజున జ్వాలతోరణోత్స వం,నధీహరతీ మొదలైన వాటికి సంబందించి పలు ఏర్పాట్లు చేయబడ్డాయి.భక్తులు వేకువజాము నుండే అధిక సంఖ్యాలో ఆలయాన్ని సందర్శించారు.కార్తికమాసంలో ప్రభుత్వ పెలవుదినాలు,కార్తిక సోమవారాలలో భక్తులు అధిక సంఖ్యాలో క్షేత్రానికి చేరుకోవడం జరిగింది. భక్తులందరు సంతృప్తికరంగా శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా దర్శనం ఏర్పాట్లు చేయడం జరిగింది.ఎక్కడ చూసిన ఓంకార నాధంతో అద్యాత్మికత ఉట్టిపడుతుంది. క్షేత్రంకు నలువైపుల భక్తజనసందోహంతో కిక్కిరిసిపోయింది. శ్రీస్వామిఅమ్మవార్ల దర్శన బాగ్యం కోరకు భక్తులు పెద్ద ఎత్తున శ్రీశైలంకు తరలివచ్చారు వేకుజాముననే పాతళ గంగమ్మ వద్ద పుణ్యస్నానాలు అచరించి మ్రొక్కులు తీర్చుకుంటూ కార్తిక దీపాలని వెలిగిస్తూ భక్తి శ్రద్దలతో తమను చల్లాగా చూడు స్వామి అంటూ మల్లన్న స్వామిని మనసార వేడుకుంటున్నారు.క్షేత్రంలో ఎక్కడ చూసిన భక్తి పారవశ్యంతో మురిసిపోతున్నారు.

**సిబ్బందికి ప్రత్యేక విధులు:** భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా సదుపాయాలను కల్పించేందుకై దేవస్థానం పర్యవేక్షకులకు,ఇతర సిబ్బందికి ప్రత్యేక విధులను కేటాయించడం జరిగింది.

**దర్శనం ఏర్పాట్లు:** కాగా భక్తుల రద్దిని ధృష్టిలో పెట్టుకోని వేకువజామున గం.3.00లకు ఆలయ ద్వారాలు తెరచి,ప్రాతకాల పూజల అనంతరం వేకువ జామున గం.4.30ల నుంచి సాయంకాలం గం.4.00ల వరకు దర్శనాలు కల్పించబడుతున్నాయి.అదే విధంగా తిరిగి సాయంత్రం గం.5.30ల నుంచి రాత్రి గం.11.00ల వరకు దర్శనాలు కొనసాగాయి.ఈ రద్ది రోజులల్లో భక్తులకు స్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతుంది.అదే విధంగా రద్దిరోజులలో గర్భాలయ అభిషేకాలు పూర్తిగా నిలుపుదల చేయబడుతాయి.రెండు విడతలుగా రుద్రహోమం, మృత్యుంజయహోమం జరిపించబడుతున్నాయి.గర్బాలయ ఆర్జిత అభిషేకాలు,సామూహిక ఆర్జిత అభిషేకాలు నిలుపుదల చేయబడ్డాయి.భక్తుల సౌకర్యార్థం శ్రీస్వామిఅమ్మవార్ల అలంకార దర్శనం మాత్రమే అవకాశం కల్పించబడింది.అదే విధంగా కార్తిక మాసంలో మొత్తం 16 రోజులు (భక్తులరద్ది అధికంగా ఉండే రోజులు) శ్రీస్వామివార్ల స్పర్శదర్శనం కూడా నిలుపుదల చేసి శ్రీస్వామివార్ల అలంకార దర్శనం మాత్రమే కల్పించ బడింది. స్వామివార్ల స్పర్శదర్శనం టికేట్లు కేవలం ఆన్‌లైన్‌లో మాత్రమే అందుబాటులో ఉంటాయి.

**క్యూలైన్లలో అల్పాహారం:** కార్తికమాసంతా క్యూకాంప్లేక్స్ లో వేచిఉండే భక్తులకు నిరంతరం అల్పాహారం మరియు మంచినీరు అందజేయ బడుతున్నాయి. అదే విధంగా ఈ ఉదయం వేళలలో వేడిపాలు కూడా అందజేయబడ్డాయి.

**కార్తికదీపోత్స వం:** భక్తులు కార్తికదీపారాధన చేసుకునేందుకు వీలుగా ఆలయ ఉత్తరమాడ శివవీది మరియు గంగాధరమండపం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది.

**అన్నప్రసాద వితరణ:** భక్తులకు అన్నదాన భవనములో ఉదయం 10.30 నుండి అన్నప్రసాదాల వితరణ చేయబడుతున్నాయి.అలాగే సాయంత్రం గం.6.30ల నుంచి భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేయబడుతుంది.

# మాజీ సిఎం ఆదేశంతో వాసంతి తల్లిదండ్రులకు రూ.10లక్షల చెక్కును అందజేత

**: ముచ్చుమర్రిలో వాసంతి కుటుంబానికి అన్నివిధాల వైఎస్ఆర్‌సి పార్టీ అండగా వుంటామనీ హామీ**
**: నిత్యం మహిళలపైన బాలికలపైనా అత్యాచారాలు జరిగిన అరికట్టడంలో ప్రభుత్వం విఫలం**



**పగిడ్యాల, నవంబరు 3,ప్రభాతవార్త**
రాష్ట్రమాజీ ముఖ్యమంత్రి వైసిపి అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అదేశాలమేరకు నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం కొత్త ముచ్చుమర్రి గ్రామానికి చెందిన సంగెం వాసంతి తల్లిదండ్రులు మద్దిలేటి, సుజాతలకు రూ. 10లక్షలు చెక్కును అందజేసినట్లు కర్నూలు జిల్లా చైర్మెర్ పాపిరెడ్డి ఆలూరు ఎంఎల ఏ విరుపాక్షి,ఎంఎల్‌సి ఇషాక్, మాజీ ఎంఎల్‌సి గంగుల ప్రభాకరెడ్డి, నంద్యాల జిల్లా వైసిపి అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, నందికొట్కూరు వైసిపి ఇన్‌చార్ ్జ డాక్టర ధార సుధీర్ తెలిపారు. ఆదివారం సాయంత్రం కొత్త ముచ్చుమర్రి గ్రామానికి చేరుకుని వాసంతి తల్లిదండ్రులైన మద్దిలేటి, సుజాతను వారు పరామర్శించారు. అనందరం రూ. 10లక్షల చెక్కును వారికి అందజేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి మహిళలకు, బాలికలకు రక్షణలేకుండా పోయిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు కాలంలో మహిళలు చిన్నారిబాలికలపై అత్యాచారాలు, హత్యలు జరుగు తున్నా అరికట్టడంతో కూటమి ప్రభుత్వ ఘోరంగా విఫలంచెందిందనీ అరోపించారు. గత వైసిపి ప్రభుత్వ హాయాంలో 300మంది మహిళలు అదృశ్యమయ్యారనీ అరోపించిన పవన్ కళ్యాణ్ రాష్ట్రఉపముఖ్యమంత్రి అయినా ఎందుకు నోరుమెదపడంలేదనీ ప్రశ్నించారు. మహిళలకు రక్షణగా జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దిశా చట్టాన్ని తెచ్చారనీ, చట్టంవల్ల ఎలాంటి ఇబ్బందికలగ కుండా రక్షణకల్పించయడం జరిగిందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలో కి వచ్చిననాటి నుండి దిశాచట్టాన్ని నిర్వీర్యచేశారనీ విమర్శించారు. రాష్ట్ర హోంమంత్రి మహిళా అయినప్పటికీ మహిళలపైన, బాలికలపైన హత ్యలు, అత్యాచారాలు జరిగినా పట్టించుకున్న పాపానపోలే దన్నారు. వాసంతి కుటుంబాన్ని అన్నివిధాల ఆదుకుంటామనీ అన్నారు. వాసంతి అచూకి లేదనీ, ఎముకలైనా దొరికితే తెచ్చిఇవ్వండి దహన సంస్కారాలు చేసుకుంటామనీ వాసంతి తల్లిద ం్రడులు వైసిపి నేతల ఎదుటు అవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఈ లాంటి సంఘటనలు నిత్యం జరుగుతున్నాయనీ ఈలాంటి సంఘటనలకు పాల్పడిన వారిని ఉరితీసి చంపివేయాల న్నారు. నాలుగునెలలు పూరైనా వాసంతి అచూకి తెలియలేదనీ నింధితులు మాత్రం దర్గాగా గ్రామంలో తిరుగుతు న్నారనీ వాసంతి తల్లిదండ్రులు మద్దిలేటి, సుజాత వైసిపినేతల ఎదుటు కన్నీటి పర్యంత మయ్యారు. ఈ లాంటి సంఘటనలు జరకుండా నింధితులను నడిరోడ్డుపై ఎన్‌కౌంటర్‌చేయాలనీ వాసంతి తల్లిదండ్రులు అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి జెడ్పీటీసిలు యుగంధర్‌రెడ్డి, సుధాకరెడ్డి, జగదీశ్వరెడ్డి, మాజీ జెడ్పీపిటిసి వైసిపి మండల అధ్యక్షుడు పుల్యాల నాగిరెడ్డి, పగిడ్యాల సర్పంచ్ పెరుమాల శేషన్న, వైసిపి నాయకులు లోకేశ్వరెడ్డి, గౌస్, రాఘవరెడ్డి, మాభాష,ఉపేంద్రారెడ్డి, నాగార్జున రెడ్డి, మన్సూర్, మండ్లెం రమణ, పాలూరి వెంకటే శ్వర్లు, రమేష్‌నాయుడు, కాటం రమేష్‌రెడ్డి, పగిడ్యాల సింగిల్ విండో మాజీ చైర్మెన్ సి.రామచంద్రారెడ్డి, నందికొట్కూరు మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ ఉస్మాన్‌భాష, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిబద్ధతకు.. పదోన్నతులు ప్రొత్సాహం
- మేయర్ బి వై రామయ్య, కమిషనర్ రవీంద్రబాబు



**కర్నూలు మున్సిపల్, నవంబర్ 3, ప్రభాతవార్తః**
నిబద్ధతతో పనిచేసే ఉద్యోగులకు పదోన్న తులు అనేవి ప్రొత్సాహం లాంటివని నగర పాలక సంస్థ మేయర్ బి వై రామయ్య, కమిషనర్ ఎస్ రవీంద్రబాబు అన్నారు. సీనియర్ అసిస్టెంట్‌ల నుండి సూపరింటెండెంట్‌లుగా పదోన్నతులు పొందిన కె రామకృష్ణ, టి అబ్దుల్ వాజిద్ లకు మేయర్, కమిషనర్ నియామక పత్రాల ఉత్తర్వులను అందజేశారు. ఈసందర్బంగా వారిని అభినందించిన మేయర్, కమిషనర్‌లు మాట్లాడుతూ పదోన్నతి పొందడం అంటే బాధ్యత పెరగడమని నగర పాలక కోసం మరింత శ్రమపడి తమతో పాటు సంస్థకు మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మేనేజరు చిన్నరాముడు, సూపరింటెండెంట్ సుబ్బన్న, సిసి రవి తదితరులు పాల్గొన్నారు

# బార్లుగా మారిన.. మద్యం దుఖాణాలు..!

**- నిబంధనలను గాలికొదిలేసిన మద్యం వ్యాపారులు**
**- చర్యలు తీసుకుంటాం ఎక్సైజ్ సి.ఐ మంజుల**



**కోడుమూరు,నవంబర్ 3, ప్రభాతవార్త :**
నూతన మద్యం పాలసీని తెరపైకి తెచ్చిన కూటమి ప్రభుత్వం విధి విధినాలను తప్పని సరిగా పాటించాలన్న నిబంధలను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. అంతే గాక ఎక్కడా కూడా మద్యం దుఖాణాల దగ్గర మద్యంను తాపేందుకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతులు ఇచ్చే ప్రస్తేక్తే లేదని, అలాగే బెల్టు షాపులు నిర్వహిస్తే బెల్టు తీస్తామని కూడా కూటమి ప్రభుత్వం తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారి చేసిన విషయం తెలిసిందే. అయితే కోడుమూరు పట్టణంలో ఉన్న మద్యం దుఖాణాలను ఏర్పాటు చేసుకున్న సిండికేట్ వ్యాపారులు కూటమి ప్రభుత్వ హెచ్చరికలను గాలికొదిలేశారు. కోడుమూరు పట్టణంలో మద్యం దుఖాణాలు ఏర్పాటు అయినప్పటి నుంచి ఇంత వరకూ కూడా స్థానిక ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణలు లేక పోవడంతో మద్యం వ్యాపారులు ప్రభుత్వ విధి విధానాలను పక్కన పడేసినట్లు తెలుస్తోంది. అందుకే ఇక్కడి వ్యాపారులు మద్యం దుఖాణాల దగ్గర వారంతకి వారే మద్యం ప్రియులకు మద్యం తాపేందుకు అనధికార కేంద్రాలను ఏర్పాటు చేసుకొని మద్యం విక్రయాలను నిర్వహిస్తున్నారు. పట్టణంలోని శ్రీ లక్ష్మీ వైన్ షాప్,సాయి రాజేంద్ర వైన్ షాపుల దగ్గర ఏర్పాటు చేసిన అనధికార కేంద్రాలను ఏర్పాటు చేసుకొని వాటిని బార్లుగా మార్చి ప్రియులకు మద్యం తాపిస్తున్నారు. ఇది ఇలా ఉంటే దుఖాణాల దగ్గర ప్రియులకు ఏర్పాటు చేయాల్సిన ధరలను సూచించే పట్టికలను ఏ ఒక్కరూ ఏర్పాటు చేయక పోవడం గమనార్హం. ఇది ఇలా ఉంటే తమకు దక్కిన మద్యం షాపులకు పెట్టిన పెట్టుబడులు రావాలంటే తమ ఆదాయాలను పెంచుకునేందుకు ఇక్కడ ఉన్న మద్యం వ్యాపారులు ఊరురా.. బెల్టు షాపులను నిర్వహిస్తూ సొమ్ము చేసుకోవడమే లక్ష్యంగా ఎంచుకున్నట్లు తెలుస్తోంది. వీటిని నియంత్రించాల్సిన స్థానిక ఎక్సైజ్ అధికారులు నామమాత్రంగా చర్యలు తీసుకోక పోవడంపై సర్వత్రా ఆరోపణలు వినవస్తున్నాయి.

**అనుమతుల్లేకుండా కేంద్రాలు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటాం :** కోడుమూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మద్యం దుఖాణాల దగ్గర మద్యం తాపేందుకు ఏ ఒక్కరికీ అనుమతి కేంద్రాల ఏర్పాట్లకు అనుమతుల్లేవని కోడుమూరు ఎక్సైజ్ సి.ఐ మంజుల అన్నారు. ఎవరైన దుఖాణాల దగ్గర అనధికారికంగా కేంద్రాలు ఏర్పాటు చేసుకొని మద్యంను తాపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటి వరకు కోడుమూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏరా ్పటైన మద్యం దుఖాణదారులకు ఈ నెల 7వ తేది నుంచి లైసన్స్‌లను ఇస్తున్నట్లు తెలిపారు.

# చోరీ.. నిందితుడు అరెస్టు



**నంద్యాల, నవంబరు 3, ప్రభాతవార్తప్రతినిధి**
శిరువెల్ల గ్రామంలో చెరేకి పాల్పడ్డ నిందితుని అరెస్టు చేసినట్లు యస్‌పి అదిరాజ సింగ్ రాణా అదివారము విలేకర్లకు చెప్పారు. అయన తెలిపిన వివరాల మేరకు నంద్యాల జిల్లా శిరువెళ్ల గ్రామంలో బద్రి శ్రీనివాసులు ఇంటిలో సెప్టెండరు 18వ తేదిని గుర్తులు తెలియని వ్యక్తులు చోరీ చేశారని శిరువెల్ల పోలీసుల స్టేషన్‌లో పిర్యాదు చేశారు. దీనికి చాలెంజీగా తీసుకున్న శిరువెల్ల పోలీసులు జిల్లా అదనపు యస్‌పి యుంగదర్ బాబు నేతృత్వంలో దర్యాప్తు చేపట్టారు అందులో బాగంగా అదివారము నిందితుడు గోవిందపల్లెకు చెందిన నరసింహులు అరెస్టు చేశామన్నారు. అతని వద ్దనుండి 6.5తులాల బంగారు 780000 నగదను మొత ్తం 1140000 స్వాదీనము చేసుకుని అరెస్టు చేశామని చెప్పారు.

# సి.ఎం.రిలీఫ్ ఫండ్ అందజేసిన ఎమ్మేల్యే గిత్తా జయసూర్య



**నందికొట్కూరు,నవంబర్ 3,ప్రభాతవార్త:**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన రూ. 7,00,000ల చెక్కును నియోజకవర్గం ఎమ్మేల్యే గిత్తా జయసూర్య లబ్దిదారులకు అందజేశారు. మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరు గ్రామంలోని బిజ్జుల ఉషారాణి అనారోగ్యానికి గురి కావడంతో ఆమె చికిత్స నిమిత్తం సి.ఎం. సహాయ నిధి నుండి వచ్చిన చెక్కును ఆదివారం ఎమ్మేల్యే, నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ గౌరు వెంకటరెడ్డి లు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ రఘురామిరెడ్డి, నాయకులు జయరామిరెడ్డి, హరిసర్వోత్తమ రెడ్డి, ఉదయ్‌కిరణ్‌రెడ్డి, స్తానిక నాయకులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో జింక మృతి

**మిడుతూరు, నవంబర్03, ప్రభాతవార్త;** మండలంలోని కడుమూరు, పైపాలెం గ్రామాల మధ్య గట్టు ప్రాంతంలో జింక మృతి చెందింది. జింక మృతదేహాన్ని బట్టి పరిశీలిస్తే కుక్కల దాడికి గురై మృతిచెందినట్లు తెలుస్తోంది.



## కల్తీ నెయ్యిపై.. పోలీసు పంజా..!

**(మొదటి పేజీ తరువాయి ) :** సుబ్రహ్మణ్యం కల్తీ నెయ్యిపై పంజా విసిరారు. ఈ వార్త ఆదివారం సంచలనంగా మారింది. మరోసారి కల్తీనెయ్యి వెలుగులోకి వచ్చింది. ఈ నెయ్యి ఎలా తయారు చేస్తారు, ఎక్కడికి సరఫరా అవుతుంది అనే విషయాలు విచారణలో తేలాల్సి ఉంది. నందికొట్కూరు మండలం బ్రాహ్మణకొట్కూరు పోలీసు స్టేషన్ పరిధిలో తెలంగాణ రాష్ట్రం సరిహద్దుకు సమీపంలో కోళ్లబావాపురం గ్రామంపై ఆదివారం తెల్లవారుజామున నందికొట్కూరు రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం, బ్రాహ్మణకొట్కూరు ఎస్ఐ తిరుపాలు, మిడుతూరు ఎస్ఐ ఓబులేసులు తమ సిబ్బందితో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. పోలీసుల తనిఖీలో 30కేజీల కల్తీ నెయ్యి, 30 లీటర్ల నాటుసారా, ఎలాంటి రికార్డులు లేని తొమ్మిది మోటారు బైక్‌లు బయటపడ్డాయి. కల్తీ నెయ్యి విషయంలో సీఐ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కోళ్లబావాపురం ప్రాంతంలో ఎలాంటి డైరీలు లేవని, అంత మొత్తంలో నెయ్యి తయారు చేసే పశు సంపద కూడా లేదన్నారు. మరి అంత నెయ్యి ఎలా తయారు చేశారు, ఎక్కడికి సరఫరా చేస్తున్నారనే విషయాలపై ఆరా తీస్తున్నామన్నారు. ఈ సంఘటనపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## పరోక్ష వడ్డింపు..
## అదనపు విద్యుత్ చార్జీల మేళయింపు..!

**ఛార్జీల పెరుగుదల ఇలా:** ఇంత వరకు గృహ వినియోగదారునికి నెలకు 30 యూనిట్లలోపు వరకు యూనిట్‌కు రూ.1.90పైసలు వసూలు చేస్తున్నారు..తాజాగాఇంధన సర్దుబాటు ఛార్జీలతో కలిపి ఇదే యూనిట్‌కు కనిష్టంగా రూ.3.20 వరకు వసూలు చేయనున్నట్లు తెలుస్తోంది.. అలాగే 400 యూనిట్ల వరకు నమోదైన వినియోగదారునికి యూనిట్ ధర ప్రస్తుతానికి రూ.9.75 కాగా ఇకపై యూనిట్ ధర రూ.12.30 వరకుపెరగవచ్చనే అంచనాలు ఉన్నాయి.. అంటే ప్రస్తుతం చెల్లించే నెలవారీ కరెంట్ బిల్లుకు దాదాపు రెట్టింపు ఛార్జీలు చెల్లించాల్సి వస్తోంది..

**పెరుగుతున్న భారం:** ఇప్పటికే 2019-20, 2020-21 సంవత్సరాలకు ఇంధన సర్దుబాటు కింద యూనిట్‌కు 40పైసలు, 65 పైసలు చొప్పున రెండు భారాలుమోపారు..ఇక ఈ నెల నుండి ఏపీఈఆర్‌సీ ఆదేశాల మేరకు అదనంఆ యూనిట్‌కు రూ.1.21 చొప్పున మోయాల్సి వస్తుంది.. ఈ మూడు కలిపితే ప్రతి యూనిట్‌పై అదనంగా రూ.2.26 చొప్పున భారం పడనుంది.. నెలవారీ కరెంట్ వినియోగ చార్జీల కంటే ఈ సర్దుబాటు వడ్డనంగా వేస్తున్న భారం పైన వినియోగదారుల నుంచి ఆగ్రహం వ్యక్తమవుతోంది..

## శ్రీగిరిలో వైభవంగా పల్లకీ ఉత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్03,ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం దేవస్థానం శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

## హోరా హోరిగా వాలీబాల్ పోటీలు

**చాగలమర్రి,నవంబర్ 3,ప్రభాతవార్త:** మండలంలోని శెట్టివీడు గ్రామంలో వెలసిన మార్తోమా చర్చి 26వ వార్షికోత్సవం వాలీబాల్ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలను రెవ.అభిన్ సి మాథ్యూ పాస్టర్ ప్రేమ్‌కుమార్ దాతలు ప్రారంభించారు. ఈ సంధర్భంగా నిర్వాహకులు మాట్లాడుతు వివిధథ ప్రాంతాలకు చెందిన 18 జట్లు పాల్గొంటున్నాయని వారు తెలిపారు. ఈ పోటీలలో విజేతలకు మొదటి బహుమతి రూ.10 వేలు దాత మాజి సర్పంచ్ నరసింహ్మారెడ్డి, మాబుషరీఫ్, మాబుబాషలు, రెండవ బహుమతి రూ.7500లు చిన్న భికారి, టి.ఎన్.బాష, రాధికలు, మూడవ బహుమతి రూ.5 వేలు ప్రసాద్‌కుమార్ అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు షాలోమ్, రాముడు, నరసింహ్మ ,గ్రామస్తులు పాల్గొన్నారు.



## సిపిఎం ఆద్వర్యంలో జరిగే కార్యక్రమాలను విజయవంతం చేయండి

**: జిల్లా కార్యవర్గ సభ్యులు వి.ఏసురత్నం,**

**ఆత్మకూరు,నవంబర్03,ప్రభాతవార్త:** అధిక ధరలు విద్యుత్ ట్రూఫ్ ఆఫ్ చార్జీలపై మహిళలపై జరుగుతున్న ఆఘాత్యాలను నిరశిస్తూ ఈనెల 8వతేది నుంచి 15వతేది వరకు జరిగే ప్రజాపోరు కార్యక్రమాలను విజయవంతం చేసే విదంగా ప్రజలు తరలి రావాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఏసు రత్నం, పట్టణ కార్యదర్శి రణదీర్ సిపిఎం పార్టీ పట్టణ నాయకుడు డి.రామ్‌నాయక్ అధ్యక్షతనంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిధులుగా హజరైయ్యారు. ఆదివారం పట్టణంలోని డాక్టర్ దనుంజయ్య మిటింగ్ హల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ చార్జీలు, లైంగిక దాడులు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాలపై ప్రజా పోరుకు సిద్ధం కావాలని అన్నారు. విశాఖ ఉక్కు ప్రవేటికరణ ఇసుక కొరతతో పనులు లేక ఇబ్బందులు పడుతున్న భవన నిర్మాణ కార్మికులకు అండగా నిలిచే విదంగా సిపిఎం పార్టీ ఆద్వర్యంలో జరిగే కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ నాయకులు స్వాములు, సురేంద్ర, నాగేశ్వరరావు, షేక్.ఇస్మాయిల్, సద్దాం హుసేన్, తదితరులు పాల్గొన్నారు.



## శబరిమలకు పాదయాత్ర

**చాగలమర్రి,నవంబర్ 3,ప్రభాతవార్త:** ఆగలమర్రి పట్టణానికి చెందిన అయ్యప్ప మాలధారుడు గురుస్వామి వాసు శబరిమలకు పాదయాత్ర చేపట్టారు. స్తానిక ఏకశిలా పదునెట్టాంబడి ఆలయం నుండి ఆదివారం పాదయాత్రను ప్రారంభించాడు. ఈ సంధదర్భంగా ఆయన మాట్లాడుతు చాగలమర్రి నుండి శబరిమలకు ఈ నెల 29 నాటికి చేరుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో పలువురు స్వాములు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్న కేంద్రం

**నందికొట్కూరు,నవంబర్ 3,ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకు హిందూ మతాన్ని ముందుకు తీసుకొస్తున్నారని సి.పి.ఎం.పార్టీ జిల్లా కార్యదర్శి టి.రమేష్‌కుమార్ తెలిపారు. ఆదివారం స్తానిక శ్రీనంది జూనియర్ కళాశాలలో మండల మూడో మహాసభ మద్దిలేటి అధ్యక్షతన జెండా విష్కరణ చేసి నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు దేశంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరిగిపోతున్నదని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కావాలని 14 నెలల పాటు రైతాంగం ఢిల్లీ సరిహద్దుల్లో ఆంధోళన చేసిన సంధర్భంగా ప్రధాని నరేంద్రమోడీ హామీ ఇచ్చి అమలు చేయకుండా మోసం చేశారని ఆయన ఆరోపించారు. కార్మికులు కష్టజీవుత రాజ్యాధికారం కోసం పార్టీ కార్యకర్తలు పనిచేయాలని నాయకులు పిలుపు నిచ్చారు. అనంతరం సిపిఎం పార్టీ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా ఎం.నాగేశ్వరరావు, కమిటీ సభ్యులుగా టి.గోపాలకృష్ణ, బెస్తరాజు, కొంగర వెంకటేశ్వర్లు, డి.వి.నాయక్, షేక్ కాజబాషా, దూదేకుల బాబు తదితర 12 మందితో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సి.నాగన్న, ఆంజినేయులు, గోపాల్, ఉస్మాన్ ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీశ్రీ హుల్తి లింగేశ్వర స్వామి,బీరప్ప స్వామి ఉత్సవాలు

**పత్తికొండ,నవంబరు 3,ప్రభాతవార్త**

మండల పరిధిలోని పెద్దహుల్తి గ్రామంలో కార్తీకమాసం పురస్కరించుకుని శ్రీశ్రీ హుల్తి లింగేశ్వర స్వామి,బీరప్ప స్వాముల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. దీపావళిని సందర్బంగా గత మూడురోజుల నుండి ఉత్సవాలు జరుగుతున్నాయి ఆదివారం గంగపూజతో ఉత్సవాలు ముగిశాయి. ఉదయం స్వామి వారికి అభిషేకం,బిల్వార్చన, మహామంగళారతి తదితర పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం గ్రామ పురవీధుల గుండా స్వాముల వారిని ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. సాయంత్రం గంగపూజ నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంధ్ర నుండే కాక కర్ణాటక,తమిళనాడు, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారికి మొక్కులు తీర్చుకున్నారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు. ఈ పూజల్లో కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు,ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు,తుగ్గలి నాగేంద్ర,సిపిఐ,రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పి రామచంద్రయ్య,చేతివృత్తిదారుల సంఘం అధ్యక్షులు కారన్న,సిపిఐ మండల కార్యదర్శి రాజాసాహెబ్ తదితరులు హాజరై స్వాముల వారిని దర్శించుకున్నారు.



## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జనవరి 5న హైందవ శంఖారావం

**కర్నూలు విద్య, నవంబర్ 3, ప్రభాతవార్తః**



హిందూ దేవాలయాల స్వయం ప్రతిపత్తి కోరుతూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లో 2025 జనవరి 5న హైందవ శంఖారావం పేరుతో విజయవాడ నగరంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆదివారం జరిగిన క్షేత్ర సమావేశంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రాంత కార్యవాహ మాన్య వేణుగోపాల్ నాయుడు అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఉన్న లౌకిక రాజ్యంలో అన్నిమతాలను సమానంగా చూడాలన్న భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాలరాస్తు గత భారత ప్రభుత్వాలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం హిందూ సమాజాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశాయన్నారు. ప్రార్థనస్థలాలు, ఆస్తుల విషయంలో ఇతర మతాలకు విపరీతమైన స్వేచ్ఛనిస్తు అదే సమయంలో అత్యధిక వర్గానికి చెందిన హిందువుల దేవాలయాలపై మాత్రమే ప్రభుత్వ నియంత్రణ ఉండడం తీవ్రమైన ఆక్షేపణియమని ఎట్టి పరిస్థితుల్లో హిందూ దేవాలయాలపై ప్రభుత్వ ఆజమాయిషీ పూర్తిగా తొలగించే వరకు ఈఉద్యమం ఆగదని తెలిపారు.రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ విభాగ్ కార్యవాహ రఘువీర్, జిల్లా సంఘ్‌చాలక్ యన్ వి ఎస్ గుప్త, జిల్లా కార్యవాహ చంద్రశేఖర్, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సహకార్యదర్శి ప్రాణేష్, ఆధోని ఎమ్మెల్యే పార్థసారధి, జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ, విశ్వహిందూ పరిషత్ కర్నూలు, ఆదోని జిల్లాల అధ్యక్షులు మద్దిలేటి, బసవనగౌడ్, కార్యదర్శులు మాళిగి భానుప్రకాష్, హనుమంతరెడ్డి, వివిధ క్షేత్రస్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొలనుభారతి క్షేత్రానికి రెగ్యులర్ ఈవోను నియమించాలి

**కొత్తపల్లి, నవంబర్ 3, ప్రభాతవార్తః**

కొలనుభారతి క్షేత్రానికి రెగ్యులర్ ఈవోను నియమించాలని కాకనూరు శారదాపీఠం పీఠాధిపతి శివయోగేంద్ర సరస్వతి అన్నారు. ఆయన ఆదివారం కొలనుభారతి క్షేత్రాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెగ్యులర ఈవో లేకపోవడంతో క్షేత్రం పరిరక్షణ కరువయిందన్నారు. అనాధికారికంగా కొంది మంది గురువారం రాత్రి సమయాల్లో పూజలు నిర్వహించడం మంచిది కాదన్నారు. రెగ్యులర్ ఈవో లేకపోవడంతో ఇలాంటి పరిణామాలు జరుగుతున్నాయని అవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి రెగ్యులర్ ఈవోను నియమించాలన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ పురోహితులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు

**బనగానపల్లె, నవంబర్3, ప్రభాతవార్త:** ఐసీడీఎస్ ప్రాజెక్టు బనగానపల్లె పరిధిలో గల బనగానపల్లె మండలం, అవుకు మండలం, కోవెలకుంట్ల మండలానికి సంబంధించిన అంగన్‌వాడీ సహాయకురాలు, ఆయా పోస్టులకు అప్లికేషన్ పెట్టుకున్న అభ్యర్థులకు ఈనెల 6వ తేది బుధవారం డోన్ ఆర్డీవో రెవెన్యూ డివిజన్ కార్యాలయం నందు ఆర్డీవో రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహింబడునని ఉదయం 10గంటలకు హాజరుకావాలని ఐసీడీఎస్ సీడీపీవో ఉమామహేశ్వరమ్మ తెలిపారు. ఈ సందర్భంగా సీడీపీవో ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ సంజామల మండలంలో సంజామలకు సంబంధించిన అంగన్‌వాడీ కార్యకర్త మరియు అంగన్‌వాడీ సహాయకురాలకు సంబంధించి అప్లికేషన్ పెట్టుకున్న అభ్యర్థులు ఈనెల 7వ తేది గురువారం నంద్యాల ఆర్డీవో కార్యాలయం నందు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఉదయం 10గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించబడునని ఆమె తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారు మాత్రమే హాజరుకావాలని ఆమె తెలిపారు. కార్యాలయం నుండి కాల్‌లెటర్ పంపడం జరిగిందని ఆమె తెలిపారు. హాజరవుతున్న అభ్యర్థులు దరఖాస్తులో జతపరిచిన సర్టిఫికెట్స్ అన్ని ఒరిజనల్ సర్టిఫికెట్స్‌లో హాజరుకావాలని ఆమె తెలిపారు. గర్భవతులు, బాలింతలు మరియు చిన్న పిల్లల తల్లులు ఇంటర్వ్యూకు వచ్చినప్పుడు తోడు తెచ్చుకోవాలని తెలిపారు. డోన్ ఆర్డీవో కార్యాలయానికి హాజరుకావాల్సిన అభ్యర్థులు వెంకటాపురం, పలుకూరు-3, బనగానపల్లె, భీమునిపాడు-1 ఆయా పోస్టుల వారు హాజరుకావాలని ఆమె తెలిపారు. అలాగే నంద్యాల ఆర్డీవో కార్యాలయానికి హాజరుకావాల్సిన అభ్యర్థులు సంజామల-3 ఏడబ్ల్యూసీ పోస్టు, సంజామల-1, ఏడబ్ల్యూసీ ఆయా పోస్టు, సంజామల-2 ఏడబ్ల్యూసీ ఆయా పోస్టు వారు హాజరుకావాలని సీడీపీవో తెలియజేశారు.



## ఉపాధ్యాయురాలు జయలక్ష్మి సేవలు మరువలేనివి..!

**పత్తికొండ,నవంబరు 3,ప్రభాతవార్త**

విద్యార్థుల విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేసి పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయురాలు బి జయలక్ష్మి సేవలు మరువలేనివని పత్తికొండ మాజీ ఎంపిపి నాగరత్నమ్మ,తుగ్గలి మాజీ జడ్‌పిటిసి వరలక్ష్మిలు అన్నారు. ఆదివారం పత్తికొండ పట్టణంలోని సాయిబాబా దేవాలయ ఆవరణలోని జ్ఞాన మందిరంలో తుగ్గలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ భౌతికశాస్త్ర ఉపాధ్యాయురాలు బి జయలక్ష్మి పదవీ విరమణ కార్యక్రమం ఉపాధ్యాయుడు బాబురావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పత్తికొండ,తుగ్గలి ఎంఈఓలు రమేష్, మాలతి,మాజీ ఎంపిపి నాగరత్నమ్మ,మాజీ జడ్‌పిటిసి వరలక్ష్మి,రిటైర్డ్ ఎంఈఓ మస్తాన్‌వలి,ప్రభుత్వ జూనియర్ కళాశాల సీనియర్ అధ్యాపకులు వీరేశప్ప,రిటైర్డ్ ఉపాధ్యాయులు త్రిభునేశ్వర్‌రెడ్డి,పెద్దయ్య, నాగేంద్ర, చెన్నారెడ్డి,మాబు,షాహిదా,వెంకమ్మ, నారాయణ, విజయలక్ష్మి,పిఈటి అసోసియేషన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు,ఏపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు పాండురంగారెడ్డి,పత్తికొండ మాజీ సర్పంచ్ సోమశేఖర్‌లు హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయురాలు జయలక్ష్మి సున్నితత్వం గల మనిషి అని విద్యార్థుల అభివృద్ధి కోసం కృషి చేసేవారని కొనియాడారు. టీచర్ జయలక్ష్మి ఏ పాఠశాలలో పనిచేసినా విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులతో కలిసిమెలసి ఉండేవారని తెలిపారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల 2005 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు లక్ష్మన్న,లోకనాథ్‌లు మాట్లాడుతూ టీచర్ జయలక్ష్మి విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం కృషిచేశారని తెలిపారు. అనంతరం టీచర్ జయలక్ష్మి,న్యాయవాది పంపాపతి దంపతులను ఉపాధ్యాయులు, ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు,ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు, కుటుంబ సభ్యులు శాలువాలు,పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఈటి అసోసియేషన్ జిల్లా నాయకులు చందునాయక్,ఉపాధ్యాయులు,ఉపాధ్యాయ సంఘాల నాయకులు, టీచర్ జయలక్ష్మి,కుటుంబ సభ్యులు,బంధువులు,పూర్వవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడాకారులకు ప్రోత్సాహం అందించడమే స్పోర్ట్స్‌క్లబ్ లక్ష్యం

**- టిడిపి పట్టణ అధ్యక్షుడు జెట్టి వేణుగోపాల్ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో కర్నూలు**
**- నంద్యాల జిల్లా స్థాయి షటిల్ టోర్నమెంట్ ప్రారంభం**
**- స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా ఆద్వర్యంలో క్రీడలు**

**ఆత్మకూరు,నవంబర్03,ప్రభాతవార్త:** క్రీడాకారులకు ప్రోత్సాహం అందించడమే స్పోర్ట్స్‌క్లబ్ లక్ష్యమని టిడిపి పట్టణ అధ్యక్షుడు జెట్టి వేణుగోపాల్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని కేవికే ఇన్‌డోర్ స్టేడియంలో కర్నూలు - నంద్యాల జిల్లా స్థాయి ఓపెన్ షటిల్ టోర్నమెంట్ క్రీడలను ప్రారంభించారు. ముందుగా స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా ఆధ్వర్యంలో ముఖ్య అతిధులను గౌరవంగా ఆహ్వానించారు. అనంతరం షటిల్ టోర్నమెంట్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో స్పోర్ట్స్‌క్లబ్ క్రీడాకారులకు అన్ని విదాలుగా క్రీడలు నిర్వహించే విదంగా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని అన్నారు. క్రీడాకారులు మానశిక ఉల్లాసాని ఇస్తూ చదువుతో పాటు క్రీడలో ప్రతి ఒక్కరికి అవసరమని అన్నారు. రాబోయో రోజులో ప్రభుత్వం నుంచి వచ్చే క్రీడల అభివృద్ధి నోటిఫికేషన్‌లలో 2శాతం క్రీడా కోట క్రింద అవకాశం కల్పిస్తామని అన్నారు. ఈ ఓపెన్ షటిల్ టోర్నమెంట్‌ల గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.5,016, రెండోవ బహుమతి రూ.3,016, మూడోవ బహుమతి రూ.2,016లు, నాల్గోవ బహుమతి రూ.1,016 గెలుపొందిన విజేతలకు ఒక్కరోజులనే బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ముస్లిం అంజుమాన్ వేల్ఫర్ సొసైటి చైర్మన్ అసర్‌నూర్ బేగ్, టిడిపి నాయకులు శాలిపైల్వాన్, సయ్యద్‌మోటర్ షఫివుల్లా, నయబ్ సయ్యద్, అసదుల్లా, ఆత్మకూరు మాజీ సర్పంచ్ జిలాని తనయుడు మోమిన్ మునీర్‌బాష, తైక్వాండో శిక్షణ నిర్వహకులు ఖాజాహుసేన్, సామన్న, స్పోర్ట్స్‌క్లబ్ కమిటి సభ్యులు జుబైద్, జావిద్, ఖరీం, ఉపాధ్యాయులు జగదీష్, శ్రీదర్, తదితరులు పాల్గొన్నారు.



## గోనెగండ్ల రేషన్ దుకాణాలపై విజిలెన్స్‌ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు



**గోనెగండ్ల, నవంబరు,3,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని రేషన్ దుకాణాలపై శనివారం రాత్రి ఆకస్మిక దాడులు నిర్వహించినట్లు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు రామకృష్ణ,సునిల్‌కుమార్ తెలిపారు.ఈదాడులు శనివారం రాత్రి 12 గంటల వరకు సాగింది.గోనెగండ్లలో 11రేషన్ దుకాణాలు ఉండగా అందులో 8 దుకాణాలను అధికారులు రికార్డులను,స్టాక్ రిజిషర్‌లను తనిఖీ చేశారు.అందులో 1320004 అనే రేషన్ దుకాణాంలో 143రేజిల బియ్యం తక్కువ వచ్చినట్లు అధికారుల విచారణలో తెల్చారు.అలాగే 1320036 రేషన్‌దుకాణాంలో 1115 కేజిల బియ్యం తక్కువ ఉన్నట్లు విచిరణలో తెలింది. అయితే ఈరెండు దుకాణాలపై 6ఏ కేసులు నమోదు చేసినట్లు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు ఆదివారం సాయంత్రం విలేకరులకు పత్రికా ప్రకటన విడుదల చేశారు.మిగత ఆరు దుకాణాలను తనిఖీలు చేసి ఇరెగ్యూలర్ కింద వారి హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దయ్య,రమన స్థానిక వీఆర్వోలు పాల్గొన్నారు.

## పొదుపు మహిళలకు తగు సూచనలు చేసిన ఏపీఎం అడ్డాకుల శ్రీనివాసులు

**బనగానపల్లె, నవంబర్3, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఎంపిడివో కార్యాలయ ఆవరణంలో డీఆర్‌డీఏ వెలుగు కార్యాలయం నందు ఆదివారం డాక్యుమెంట్స్ మరియు మీటింగ్ మినిట్స్ వెరిఫికేషన్ రికవరీ విధానాల గురించి తెలియజేడమైనదని ఏపీఎం అడ్డాకుల శ్రీనివాసులు తెలియజేశారు. ఈ సందర్భంగా అడ్డాకుల శ్రీనివాసులు మాట్లాడుతూ ఈద్గా నగరంలోని మూడు స్వయం సహాయక సంఘాలకు రూ.30 లక్షలు స్టేట్ బ్యాంకు నుండి రుణాలు మంజూరు కావడంతో డాక్యుమెంట్స్ మరియు మీటింగ్ మినిట్స్ వెరిఫికేషన్ చేస్తూ రికవరీ విధానాల గురించి తెలియజేయడం జరిగిందన్నారు. అలాగే మహిళలు ఆర్థికంగా ఎదగాలని తగు సూచనలు చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీవోఏ, పొదుపు మహిళలు, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వెంకటేశ్వరస్వామి గుడి నిర్మాణానికి రూ.2లక్షలు అందజేసిన గుండం బ్రదర్స్



**బనగానపల్లె, నవంబర్3, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని పలుకూరు గ్రామంలో వడ్డెపేట కాలనీలో నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వరస్వామి గుడి నిర్మాణానికి గుండం బ్రదర్స్ గుండం శేషిరెడ్డి, గుండం భాస్కర్‌రెడ్డి, గుండం నాగేశ్వరరెడ్డి, గుండం అర్జున్‌రెడ్డిలు రూ.2లక్షలు ఆదివారం విరాళంగా ఇవ్వడం జరిగింది. గ్రామ వడ్డెర సంఘం సభ్యులు విరాళమిచ్చిన దాతలు గుండం బ్రదర్స్‌కు, వారి కుటుంబాలకు స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారు కోరుకున్నారు. ఈ సందర్భంగా గుండం శేషిరెడ్డి మాట్లాడుతూ పలుకూరు గ్రామంలో వడ్డెపేట కాలనీలో శ్రీ వెంకటేశ్వరస్వామి గుడి నిర్మాణం జరుగుతున్నందుకు రూ.2లక్షలు విరాళం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సంగమేశ్వరంలో ప్రత్యేక పూజలు

**కొత్తపల్లి, నవంబర్ 3, ప్రభాతవార్తః** మండలంలోని సప్తనదుల సంగమేశ్వరంలోని ఉమా మహేశ్వరాలయం లో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక శుక్ల ద్వితీయ రోజు లలితా దేవి అమ్మవారికి, శివ లింగానికి కృష్ణా జలాలతో అభిషేకం, కుంకుమార్చన, పుష్పార్చన, మంగళహరతి వంటి విశేష పూజలను ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామ శర్మ నిర్వహించారు. భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించు కునేందుకు వచ్చారు. అనంతరం ఆకాశాదీపోత్సవ కార్య క్రమం నిర్వహించారు.



## ఫీల్డ్ అసిస్టెంట్‌లపై రాజకీయ ఒత్తిళ్ళు ఆపాలి

**:-సిఐటియు నాయకులు అంజిబాబు**



**మంత్రాలయం,నవంబర్ 3,ప్రభాతవార్త:** ఎన్‌ఆర్‌ఈజీఎస్‌లో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్‌లపై రాజకీయ ఒత్తిళ్ళు ఆపాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షులు అంజిబాబు అన్నారు.ఆదివారం మంత్రాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధికి తోడ్పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్‌లను అన్యాయంగా తొగిస్తామని అనడం చాలా దారుణమన్నారు.ప్రభుత్వాలు మారినప్పుడల్లా మొదటగా తొలగించేది ఫీల్డ్ అసిస్టెంటలనే అన్నారు.అక్రమ తొలగింపులు,బెదిరింపుల కారణంగా రాష్ట్రంలో నలుగురు ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు.అక్రమంగా తొలగించిన ఫీల్డ్ అసిస్టెంట్‌లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలన్నారు.కనీస వేతనం రూ.20,000 ఇవ్వాలన్నారు. మ్యాన్‌డేస్ విధానం రద్దు చేయాలన్నారు.సీనియర్ ఫీల్డ్ అసిస్టెంట్‌లకు ప్రమోషన్‌లు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు రాజానాయక్,ప్రధాన కార్యదర్శి వీరేష్‌గౌడ్,కోశాధికారి ఈరేష నాలుగు మండలాల ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## ఆలయాల వద్ద జాగ్రత్తలు పాటించండి



**కొత్తపల్లి, నవంబర్ 3, ప్రభాతవార్తః**

కార్తీక మాసం ప్రారంభం కావడంతో ఆలయాల వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా పురోహితులు, సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని కొత్తపల్లి ఎస్ఐ ఎం కేశవ అన్నారు. ఆయన ఆదివారం మండలంలోని సంగమేశ్వరం ఎగువ పుష్కరఘాట్ వద్ద ఉన్న ఉమా మహేశ్వరాలయాన్ని సందర్శించారు. చుట్టు పరిసరాలు, కృష్ణానది జలాలను, పుష్కరఘాట్‌ను పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చేపట్టాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ఆయన వెంట పురోహితులు తెలకపల్లి రఘురామ శర్మ, పోలీస్ సిబ్బంది హరినాధ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు అన్నిరంగాల్లో రాణించాలి




**– ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు భవనాశి నాగ మహేష్**

**వెలుగోడు, నవంబర్ 3, ప్రభాతవార్త:** ఆర్యవైశ్యులు ఆర్థికంగా అన్నిరంగాల్లో రాణించాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు భవనాశి నాగ మహేష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని శ్రీలక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయం నందు నిరి ్మంచిన కళ్యాణమండపాన్ని జిల్లా అధ్యక్షులతో పాటు సోదరుడు కాశీ అన్నపూర్ణ వాసవీ ఆర్యవైశ్య వృద్ధాశ్రమం అధ్యక్షులు, నంద్యాల పట్టణ అర్యవైశ్య సంఘం అధ్యక్షులు భవనాశి శ్రీనివాసులు ప్రారంభించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు బళ్లారి వెంకట సత్యనారాయణ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆర్యవైశ్యులందరు బానసంచలతో డప్పువాయిద్యాలతో వారికి ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో శ్రీ లక్ష్మీప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని దాతల సహకారంతో నిర్మించడం సంతోషకరమనా ్నరు. బళ్లారి వెంకట సత్యనారాయణతో పాటు కమిటీ సభ్యులు కళ్యాన మండపం నిర్మించాలని కోరారు. తమ వంతు సహాయంగా తల్లిదండ్రుల జ్ఞాపకార్థకంగా కళ్యానమండపం నిర్మించడం జరిగిందన్నారు. నిరుపేద ఆర్యవైశ్య మహిళలకు కుటు ్టమిషన్లు, గ్రైండర్లు జిల్లా సంఘం తరుపున పంపిణి చేస్తామన్నారు. అంతేకాక చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకుంటే యంత్రపరికరాలు అందించేందుకు కృషిచేస్తామ న్నారు. నిరుపేద ఆర్యవైశ్య మెరిట్ ఉన్న విద్యార్థులకు ఫీజు చెల్లిస్తామన్నారు. తలి ్లదండ్రులను కోల్పోయిన విద్యార్థులు ఉంటే 0 నుండి పీజీ వరకు వారు చదువుకునే గ్రామంలోనే ఉచితంగా చదివిస్తా మన్నారు. ఈపది సంవత్సరాల కాలంలో నిరుపేద ఆర్యవైశ్యలకు సంబంధించి రూ.10 కోట్లు ఖర్చుచేయడం జరిగిందన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులు బళ్లారి వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ మేం అడగ్గానే కళ్యాణమండపానికి ముందుకు వచ్చిన భవనాశి కుటుంబ సభ్యులకు ఎల్లవేళల ఆర్య వైశ్యులు రుణపడి ఉంటారన్నారు. అనంతరం భవనాశి కుటుంబ సభ్యులను మండల ఆర్యవైశ్య సభ్యులు గజమాల ఘనంగా సన్మానించారు. ఆర్యవైశ్య మండల అధ్యక్షులు బచ్చురాము, కళ్లారి సంజీవ రాయ ప్రసాద్, లాలం నాగార్జున, నాగేళ్ళ సుబ్ర మణ్యం, బొగ్గరపు లక్ష్మీనారాయణ, తలం రాంమోహన్, శ్రీరాం, నాగేశ్వర్‌రావు, తాళ్లూరి రవిప్రసాద్, తాళ్లూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఎస్.జి.ఎఫ్. అండర్ -17 టేబుల్ టెన్నీస్ పోటీలు



**నంద్యాల,నవంబర్ 3,ప్రభాతవార్త: ప్రతినిధి:** పట్టణంలోని పద్మావతి నగర్ డిస్ట్రిక్ స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ స్టేడియంలో 68వ రాష్ట్ర స్థాయి ఎస్.జి.ఎఫ్. అండర్ -17 టేబుల్ టెన్నీస్ బాల బాలికల క్రీడలు ఆదివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ టేబుల్ టెన్నీస్ రాష్ట్ర పరిశీలకులు శ్రావణ్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై లాంచనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతు ప్రతి విద్యార్థికి చదువుతో పాటు క్రీడలు కూడా అంతే అవసరమన్నారు. 13 జిల్లాల నుండి దాదాపు 130 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లుగా నంద్యాల జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య నిర్వాహక కార్యదర్శి శ్రీనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపి స్కూల్స్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నిమ్మకాయల సుధాకర్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ టేబుల్ టెన్నీస్ కోచ్ ముంతాజ్ బేగం, రాష్ట్ర అధ్యక్షులు ఏ.పి.రెడ్డి, నంద్యాల జిల్లా స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యూకేషన్ అధ్యక్ష కార్యదర్శిలు నాగేంద్ర, దండే నాగరాజు,ట్రెజరర్ భుజంగరావు, టోర్నమెంట్ టెక్నికల్ అడ్వైజర్ విశ్వనాథ్, ఫిజికల్ డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, రాజశేఖర్,శేషు, వెంటపేషష్, సుంకన్న, షేక్ షావలి, భరత్‌రెడ్డి, నాగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్రహారం ఆంజనేయస్వామి దేవాలయంలో నూతన విగ్రహ ప్రతిష్ఠ





**హోళగుంద, నవంబర్3, ప్రభాతవార్త:** అగ్రహారం ఆంజనేయస్వామి దేవాలయంలో నూతన విగ్రహం భక్తుల సమక్షంలో పురోహితులు ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా గ్రామంలో కొద్ది దూరంలో ఉన్న అగ్రహారం ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రీ పరమపూజ్య ఆజాద శంబులింగ శివాచార్య మహాస్వాముల అమృతహస్తం ఆధ్వర్యంలో విఘ్నేశ్వరస్వామి విగ్రహం ప్రాణ ప్రతిష్ఠాపన జరిగింది. శ్రీ రాచయ్యస్వామి, పురోహితుల నుండి జరుగుతున్న వైదిక పూజలు శ్రీ గణపతి, శ్రీ ఉమామహేశ్వర స్వస్తినాంది, శాంతి ఆలయ ప్రవేశం, శ్రీ గణపతి హోమం, శ్రీ రుద్రహోమం, జయాధిహోమ కార్యక్రమాలు జరిగాయి. ఆదివారం ఉదయం 3.25గంటలకు గంగాదేవి పూజ మేళాతాళాల మధ్య కలశకందిని ముత్తైదువుల నుండి గంగాదేవి పూజ ప్రారంభమైంది. 5.25గంటల శుభముహుర్తనా విఘే ్నరస్వామి విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామాల ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీఎత్తున పాల్గొని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రహారం ఆంజనేయస్వామి సేవా సమితి వారు ఈ కార్యక్రమం చేపట్టారు.

# రైతుపై రాళ్లతో దాడి



**ప్యాపిలి నవంబరు3(ప్రభాతవార్త):** మండల పరిధిలోని నల్లబెల్లికి వెళ్ళే రహదారిలో ఉన్న తోటలోని కోట్టంలో ఎద్దులు కట్టేసుకుని కాపలా కాస్తున్న ప్యాపిలి పట్టణానికి చెందిన బిసి కాలనీకి చెందిన రైతు సురేష్ దంపతులపై గుర్తు తెలియని వ్యక్తులు రాళ్ళతో దాడి చేశారని స్థానిక పోలీసుస్టేషన్‌లో బాధితులు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాత్రి తమపై రాళ్ళతో దాడి చేశారని పేర్కొన్నారు. గతంలో కూడ తమ పోలంలో నిర్మించుకున్న కోట్టాన్ని దగ్గం చేయడం వల్ల ఎద్దులు మృతి చెందటంతో పాటు ఆస్తినష్టం కలిగిందని వాపోయారు. ఇప్పుడు గుర్తు తెలియని వ్యక్తులు రాళ్ళతో దాడులు చేశారని, తమకు రక్షణ కల్పించాలని పిర్యాదులో వేడుకున్నారు. రైతు దంపతులు ఇచ్చిన పిర్యాదుపై స్పందించిన ఎస్సై మధుసూధన్ హామీ ఇచ్చారు.

# దేవాలయం రోడ్డుకు గ్రావెల్‌తో మరమ్మతులు



**హోళగుంద, నవంబర్3, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన హోళగుంద గ్రామానికి కొద్ది దూరంలో ఉన్న అగ్రహారం హనుమప్ప గుడి నుండి ఎల్లెల్సీ కాలువ వరకు గ్రావెల్‌తో వేయించి రోడ్డును మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా ఎంపిపి తనయుడు ఇసా, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పంపాపతి, ఎంపిటిసి మల్లయ్య, సిందువలం కృష్ణయ్య, ఎర్రిస్వామి, దిడ్డి వెంకటేష్, కన్నయ్యలు మాట్లాడుతూ దేవాలయానికి, పొలాలకు వెళ్లే దారి తీవ్ర అద్వాన్నస్థితిలో ఉందని వెంటనే ఎంపిపికి సమాచారం ఇవ్వడంతో మండల ప్రజాపరిషత్ నిధులతో గ్రావెల్ వేయించామన్నారు. దీంతో భక్తులు, రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ మాలమల్లేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

**హోళగుంద, నవంబర్3, ప్రభాతవార్త:**



కార్తీకమాసం మొదటి ఆదివారం సందర్భంగా రా ష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వరస్వామికి బిల్వార్చన, స్వామి వారికి అభిషేకం, బండారు అర్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆకుపూజ, మహామంగళ హారుతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మహేష్‌స్వామి, మల్లయ ్య స్వామిలు మాట్లాడుతూ దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వరస్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడిందన్నారు. ఆంధ్ర, తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారన్నారు. భక్తులు మెట్టు పై బండారు అంటిస్తూ గిరి పైకి ఎక్కారన్నారు. భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకుల తరుపున అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు.

# గ్రామాభివృద్ధే తమ లక్ష్యం

**– ఎండిహళ్లి సర్పంచ్ సుధాకర్**

**హోళగుంద, నవంబర్3, ప్రభాతవార్త:** గ్రామాభివృద్దే తమ లక్ష్యమని ఎండిహళ్లి సర్పంచ్ సుధాకర్ అన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఎండిహళ్లి గ్రామంలో చిన్న డ్రైనేజీలు, పెద్ద డ్రైనేజీలు చెత్తాచెదారంతో నిండిపోయి దుర్వాసన వెదజల్లడంతో గ్రామంలోని పంచాయతీ సిబ్బందితో చిన ్న డ్రైనేజీ క్లీనింగ్, జేసీబీతో పెద్ద డ్రైనేజీ క్లీనింగ్ చేయించామన్నారు. గ్రామంలోని ఏమైనా సమస ్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వారు సూచించారు. ప్రతిఒక్కరు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామం బాగుంటే మనమంతా ఆరోగ్యంగా ఉంటామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రాజ్‌కుమార్, స్కూల్ కమిటీ చైర్మన్ కొండయ్య, టీడీపీ యువనాయకుడు మొయిన్, ఫీల్డ్ అసిస్టెంట్లు పరమేష్, వీరాంజనేయులు, గ్రామ టీడీపీ నాయకులు చంద్రారెడ్డి, ఖాదర్ బాషా, నాగప్ప, గ్రామస్థులు పాల్గొన్నారు.



# వ్యక్తిపై తేనెటీగల దాడి..



**మిడుతూరు, నవంబర్03, ప్రభాతవార్త;** మండలంలోని చెరకుచెర్ల గ్రామ పరిధిలోని పొలంలో చంద్రశేఖర్‌రెడ్డి అనే వ్యక్తిపై తేనెటీగలు దాడి చేశాయి. సమీపంలో బాధితుని భార్య అది గమనించి తమ బంధువులకు ఫోన్ చేసి సదరు వ్యక్తిని మిడుతూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. హెడ్‌నర్స్ మూర్తుజావలి చంద్రశేఖర్‌రెడ్డికి ప్రథమ చికిత్స చేసి, మెరుగైన చికిత్సల కోసం కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# అనాధ శవానికి అంత్యక్రియలు



**నందికొట్కూరు,నవంబర్ 3,ప్రభాతవార్త:** పట్టణంలోని ఆంజినేయస్వామి గుడి సమీపంలో దాదాపు ఏడు ఏళ్ళుగా కళ్యాణదుర్గం సంజప్ప అనాధగా జీవిస్తు రాత్రి మృతి చెందాడు. ఆదివారం ఉదయం కౌన్సిలర్ బాస్కర్‌రెడ్డి ఈ విషయాన్ని మున్సిపల్ కమీషనర్‌కు,జవ్వాజి సుంకన్న గౌడ్ సేవా సమితి నిర్వాహకులకు సమాచారం ఇవ్వడంతో వారు అంత్యక్రియలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్‌గౌడ్, దేశెట్టి శ్రీనువాసులు, బజాజ్ రంగస్వామి, పోలీసు సిబ్బంది, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

**–వ్యాయామం ప్రతి మనిషికి అవసరం డా.దుర్గా ప్రసాద్**




**వెలుగోడు, నవంబర్ 3, ప్రభాతవార్త:** వెలుగోడు పట్టణ స్టార్ యూత్ అసోసియేషన్ మరియు పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ఈసందర్భంగా డా.దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి మనిషికి మెడిసిన్‌తో పాటు వ్యాయామం తప్పనిసరి అన్నారు. బిపీ, షుగర్ ఉన్న పేషెంట్లు ప్రతిరోజు క్రమం తప్పకుండా మెడిసిన్ వాడాలన్నారు. తాము గ్రామీణప్రాంతాల్లో ప్రజలకు వైద్యసేవలు అందించడానికి సహాయ సహకారాలు అందించిన స్టార్ యూత్ అసోసియేషన్ మరియు పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వైద్యసేవలు అందించడానికి వచ్చిన డా.దుర్గాప్రసాద్‌ను, డా.హిందుమతిని స్టార్ యూత్ అసోసియేషన్ సిఈఓ హసన్ మరియు పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్షులు రామలింగారెడ్డి, జయరామిరెడ్డి, మగ్బూల్ బాష, నసురుల్లా ఖాన్, సుల్తాన్ మోహిద్దీన్ శ్రీనివాసులు, శాలువలు, పూలమాల, మెమోంటోలతో ఘనంగా సన్మానించారు. ఈవైద్యశిబిరానికి ప్రముఖ కేడం ప్రసాద్ హాస్పిటల్ నుండి బిపీ మరియు షుగర్ వ్యాధి నిపుణులు కె దుర్గా ప్రసాద్, స్త్రీ మరియు ప్రసూతి వ్యాధి నిపుణులు, ల్యాప్రోస్కోపి, సంతాన సాఫల్య చికిత్స వైద్యురాలు ఎం హిందుమతిలు పాల్గొని పెషెంట్లకు పరీక్షలు నిర్వహించి ఉచిత వైద్యసేవలు అందించారు. ఈవైద్యశిబిరం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు.

# పంట భీమా ప్రిమియం చెల్లించాలి

**–ఏవో పవన్ కుమార్**



**వెలుగోడు, నవంబర్ 3, ప్రభాతవార్త:** వెలుగోడు మండలంలోని వెల్పనూరు గ్రామంలో సాగుచేసిన వరి పంటను ఏవో పవన్ కుమార్ పరిశీలించారు. వారు మాట్లాడుతూ రైతులు పంటల భీమా పరిహారం పొందాలంటే భీమా ప్రిమియం చెల్లించాలని ప్రకృతి విపత్తులు, అకాల వర్షాలు, వర్షాభావ పరిస్థితుల్లో పంటలు నష్టపోయినప్పుడు పరిహారం అందుకోవాలంటే పంటల భీమా ప్రిమియం రైతులే చెల్లించాల్సి ఉంటుందని ఏవో తెలిపారు. వ్యవసాయ రుణాలు తీసుకొని రైతులు మరియు కౌలు రైతులు గ్రామ సచివాలయాలు, ఉమ్మడి సేవా కేంద్రాల ద్వారా పంటల భీమా ప్రిమియం చెల్లించవచ్చు. పంటల వివరాలను జాతీయ పంటల భీమా పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ఇప్పటికే బ్యాంకుల ద్వారా పంట రుణాలు తీసుకునే రైతుల నుంచి భీమా ప్రిమియం మొత్తాన్ని బ్యాంకులు మినహాయించు కుంటారు డిసెంబరు 15 లోగా పంట భీమా ప్రిమియం చెల్లించాలని ఏవో రైతులను కోరారు. ఏవోతో పాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది మహేంద్ర పలువురు రైతులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారానికై 5న చలో కలెక్టరేట్

**ఆదోని,నవంబరు 3,ప్రభాతవార్త :** విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 5వ తేదీన చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం చలో కలెక్టరేట్‌కు సంబంధించిన పోస్టర్లను యుటిఎఫ్ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ నూతన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలవుతున్నా విద్యార్థుల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. తక్షణమే ఈ సమస్యలు పరిష్కరించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న రూ.3480కోట్ల విద్యాదీవెన,వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని,సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు కేటాయించి, మెస్ చార్జీలు రూ.3వేలు పెంచాలన్నారు. తల్లికి వందనం,పూర్తి ఫీజురీయింబర్స్‌మెంట్ అమలుపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేపట్టనున్నట్లు తెలిపారు. కావున 5న జరిగే చలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి గౌస్,నాయకులు శశిధర్,నాగరాజు,సంతోష్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బసాపురం గోపాల్ ఏకగ్రీవంగా ఎన్నిక

**ఆదోని,నవంబరు 3,ప్రభాతవార్త**

కర్నూలులోని సిపిఐ కార్యాలయం నందు శనివారం రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు తిమ్మయ్య అధ్యక్షతన ఏపి రైతుసంఘం జిల్లా సమితి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు బసాపురం గోపాల్‌ను ఏపి రైతు సంఘం జిల్లా సమితిలోకి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పార్టీ వర్గాలు తెలియజేశాయి. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఏపి రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పి రామచంద్రయ్య,రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం,జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు నాగేంద్రయ్య,పంపన్నగౌడ్‌లు హాజరయ్యారు. వీరితో పాటు జిల్లా ఆఫీస్‌బేరర్లు,జిల్లా సమితి సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి హాజరైన జిల్లా ఆఫీస్ బేరర్స్,జిల్లా సమితి సభ్యుల సమక్షంలో బసాపురం గోపాల్‌ను జిల్లా సమితిలోకి తీసుకోవడం జరిగింది.

# యురేనియం ప్రతిపాదిత ప్రాంతంలో సిపిఐ రాష్ట్ర బృందం పర్యటన

**:- కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్‌లో యురేనియం తవ్వకాలు జరిపితే అడ్డుకుంటాం**

**:- ప్రజానీకానికి హాని కలిగించే ఏ చర్యనైనా కమ్యూనిస్టు పార్టీగా వ్యతిరేకిస్తాం**

**:- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి రామచంద్రయ్య ప్రభుత్వానికి హెచ్చరిక**




**దేవనకొండ,నవంబరు 3,ప్రభాతవార్త**

ప్రజా జీవనాన్ని అస్తవ్యస్తంగా మార్చే యురేనియం తవ్వకాలకు కేంద్రం ఇచ్చిన అనుమతులను తక్షణమే ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని మండలంలోని కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్‌లో యురేనియం తవ్వకాలు జరిపితే అడ్డుకుంటామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి రామచంద్రయ్య,సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి,రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథంలు హెచ్చరించారు. ఆదివారం సిపిఐ రాష్ట్ర నేతలు మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్ నందు యురేనియం తవ్వకాల ప్రతిపాదిత ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం కప్పట్రాళ్ల గ్రామంలో యురేనియం అనుమతులు తవ్వకాలకు వ్యతిరేకంగా గ్రామస్తులతో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం రిజర్వు ఫారెస్ట్ పరిధిలో 68బోర్ల తవ్వకాలకు అనుమతి ఇచ్చిందని పార్టీలకతీతంగా అందరు కలిసికట్టుగా పోరాడుదామన్నారు. తవ్వకాలు చేపడితే తీవ్ర అనారోగ్యాలకు గురికావాల్సి వస్తుందని పచ్చని పొలాలు బీడుగా మారిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. యురేనియం తవ్వకాలపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి నిలుపుదల చేయకపోతే ఆందోళన,ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని,అవసరమైతే ప్రభుత్వ కార్యాలయాల దిగ్భంధానికి శ్రీకారం చుడతామన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ఈ నెల 6న కప్పట్రాళ్ల గ్రామంలో పర్యటిస్తున్నారని రాష్ట్రస్థాయిలో ఉద్యమం చేపట్టేవిధంగా శ్రీకారం చుడతామని యురేనియం తవ్వకాల అనుమతులు రద్దు చేసే విధంగా ఒత్తిడి చేద్ధామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజాసాహెబ్,సిపిఐ మండల ప్రధాన కార్యదర్శినెం నరసారావు,రైతుసంఘం జిల్లా నాయకులు శ్రీనివాసరావు,మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు,వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కృష్ణ,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్‌కుమార్,ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు మధు,భాస్కర్,యువజన సంఘం నాయకులు రంగన్న తదితరులు పాల్గొన్నారు.

# తీర్మాణాలు చేసినట్లు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తావా..!

**:- బొజ్జమ్మ దంపతులు సవాల్**



**దేవనకొండ,నవంబరు 3,ప్రభాతవార్త :** మంల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్‌లో 2017లో యురేనియం పరిశోధన బోర్ల తవ్వకాల అనుమతికి మండల ఎంపిపిగా పదవిలో ఉన్నప్పుడు తీర్మాణాలు చేశామని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి మీడియా సమావేశాలలో అసత్యపు ఆరోపణలు చేయడం తగదని తీర్మాణాలు చేసినట్లు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తావా అని మాజీ ఎంపిపి రామచంద్రనాయుడు,టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొజ్జమ్మలు సవాల్ విసిరారు. ఆదివారం మండల కేంద్రమైన దేవనకొండలోని టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకులు,కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వెంకటప్పనాయుడు కుటుంబాన్ని రాజకీయంగా దెబ్బతీయాలనే దురాలోచనతోనే తమపై దుష్ప్రచారం చేస్తున్నట్లు పేర్కొన్నారు. యురేనియంపై అవగాహన లేని ఎమ్మెల్యే ఆరోపణలు చేయడం ఏమాత్రం సబబు కాదన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో రాష్ట్ర సిఎం జగన్‌మోహన్‌రెడ్డి బోర్ల తవ్వకాలకు కేంద్రప్రభుత్వానికి నివేదికలు పంపినట్లు గుర్తు చేశారు. యురేనియం తవ్వకాల వల్ల ఏర్పడే ప్రమాదం,అనర్థాలు తమకు తెలుసని,ప్రజల జీవన మనుగడకు ప్రమాదకరమైన యురేనియం పరిశోదన తవ్వకాలకు ఎలా మద్దతు తెలుపుతామని ప్రశ్నించారు. కప్పట్రాళ్ల సర్పంచ్ చెన్నమనాయుడు మాట్లాడుతూ వెంకటప్పనాయుడు కుటుంబంపై ఆరోపణలు చేస్తే సహించమన్నారు. తీర్మాణం చేశామని అంటున్న ఎమ్మెల్యే విరుపాక్షి దానిని నిరూపించకపోతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తావా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో చెల్లెల చెలిమిల,బేతపల్లి సర్పంచ్‌లు రామప్ప, మహేశ్వరరెడ్డి,టిడిపి నాయకులు బడిగింజల రంగన్న,మలకన్న,మల్లికార్జున గౌడ్,మల్లయ్య,రాజశేఖర్‌గౌడ్,తెర్నేకల్ చిన్న వెంకప్ప పాల్గొన్నారు.

# సుంకులమ్మవ్వ ఆలయం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం

**– మా ఊరిని బాగు చేయడమే మా లక్ష్యం**

**– టీడీపీ సీనియర్ నాయకుడు పంట రామచంద్రారెడ్డి**

**గడివేముల, నవంబర్03, ప్రభాతవార్త;**

గడివేముల మండలంలోని బూజునూరు గ్రామంలో తమ ఊరికి మంచి జరగాలని టీడీపీ సీనియర్ నాయకులు పంట రామచంద్రారెడ్డి, కుటుంబ సభ్యులు ఆదివారం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలోని సుంకులమ్మవ్వ ఆలయం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సొంత నిధులు రూ.8 లక్షలను ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. మా ఊరిని అన్ని రకాలుగా అభివృద్ధి పరిచేందుకు అన్నివిధాలా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు పంట సుబ్బారెడ్డి, పంట వంశీధర్‌రెడ్డి, పంట మద్దిలేటిరెడ్డి, పంట దిలీప్‌కుమార్‌రెడ్డి, వారి బంధువులు పంట వెంకటరమణరెడ్డి, పంట రామకృష్ణారెడ్డి, పంట చంద్రహాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వైద్యుల నిర్లక్ష్యంతో.. బాలింత మహిళ మృతి..!

- మృతిచెందిన శవం వైద్యంకోసం కర్నూలుకు తరలింపు
- ఆసుపత్రి వద్ద ఆందోళన చేసిన బాధితులు
- అందరినీ కదిలించిన పసిపాపరోదన







**మంత్రాలయం,నవంబర్ 3,ప్రభాతవార్త:**
వైద్యులు అమాయక ప్రజల జీవితాలతో ఆడుకుంటారని మరోమారు రుజువయ్యింది.ప్రజల నుండి రూ.లక్షల కాజేస్తూ చివరికి వైద్యులు ప్రాణాలను కాపాడలేకపోతు న్నారు. చివరికి ప్రజల ప్రాణాలు పోయాయని తెలిసినా ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని రూ.లక్షలు సంపాదిస్తున్నారు.వైద్యుల నిర్లక్ష్యంతో సుజాత(27) అనే మహిళ మృతిచెందిన సంఘటన శనివారం జరిగింది.సదరు మహిళ వైద్యుల నిర్లక్ష్యంతో ప్రాణాలు కోల్పోయింది. గ్రామస్తులు,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన బెళగంటి రాఘన్న,సావిత్రిల కుమారుడు బెళగంటి మల్లేష్‌కు గోనెగండ్ల పట్టణానికి చెందిన సుజాతతో గత 10 సం.లక్రితం సాంప్రదాయబద్దంగా పెద్దల సమక్షంలో వివాహం జరిపించారు.వీరి ద పతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు.ప్రస్తుతం సుజాత మూడో కాన్పుకు శనివారం తొమ్మిది నెలలు నిండాయి.గతంలో రెండు కాన్పులు సిజిరియన్ చేసినట్లు తెలిపారు.ప్రస్తుత కాన్పుకూడా సిజిరియన్ చేయాలని ఎమ్మిగనూరులో ఉన్న మెడికేర్ ఆసుపత్రికి గర్భిణీ మహిళను తీసుకెళ్ళారు.అయితే ఆసుపత్రిలో రక్తపరీక్షలు నిర్వహించాకుండా వైద్యులు మహిళకు సిజిరియన్ చేశారు.అయినా కూడా కాన్పు సక్రమంగా కాలేకపోవడంతో వైద్యులు మరోమారు మహిళకు సిజిరియన్ చేశారు.మొత్తం మహిళకు రెండుమార్లు సిజిరియన్ చేసినట్లు తెలియజేశారు.ఈ సిజిరియన్ చేసే సమయంలోనే మహిళ నోరు,ముక్కులో నుండి నీరుకారుతూ మృతిచెందినట్లు వైద్యులు గుర్తించారు.అయితే మహిళ మృతిచెందిన విషయం కుటుంబ సభ్యులకు తెలియకపోవడంతో మహిళను వైద్యం నిమిత్తం కర్నూలుకు తీసుకెళ్ళాలని వైద్యులు సూచించినట్లు పేర్కొన్నారు.కుటుంబ సభ్యులు మహిళను కర్నూలు ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రి వైద్యులు గమనించి అప్పటికే మహిళ మృతిచెందినట్లు కుటుంబసభ్యులకు తెలియజేశారు.హుటాహుటిన మహిళ మృతదేహాన్ని ఎమ్మిగనూరు ఆసుపత్రివద్దకు తీసుకువచ్చారు.ఆదివారం ఉదయం మహిళ మృతదేహంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రి ఎదుట ఆందోళన చేశారు.దెబ్బకు దిగివచ్చిన ఆసుపత్రి యాజమాన్యం మహిళ కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడానికి ఒప్పుకోవడంతో వివాదం ముగిసింది.అయితే మహిళ మృతి చెందడంతో మహిళకు జన్మించిన పసిపాపచేసే రోదన అందరినీ కలిచివేసింది.మరోమారు ఇటువంటి సంఘటనలు జరుగుకుండా ప్రభుత్వ వైద్యాధికారులు ఆసుపత్రిని సీజ్‌చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కార్తికమాసం భక్తుల భద్రతకు.. డిఎస్పి ప్రత్యేక శ్రద్ధ



**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్03,ప్రభాతవార్త**
అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రంమైన శ్రీశైలంలో కార్తికమాసం ప్రారంభం అవ్వడంతో శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జున స్వామివార్ల దర్శన బాగ్యం కోరకు భక్తులు పెద్ద సంఖ్యాలో తరలివస్తున్నారు.ఈక్రమంలోనే భద్రత ఏర్పాట్లపై ఆత్మకూరు డిఎస్పి రామాంజినాయక్ ప్రత్యేక శ్రద్ద వహిస్తూ ముందుస్తుగానినే శ్రీశైలంకు చేరుకోని 300 మంది పోలిసులకు విధులను కేటాయించారు.భక్తుల రద్దిని తలపించే ప్రాంతాల్లో మెలుకువతో విధులను నిర్వరి ్తంచాలని సూచనలు చేసారు.కార్తికమాసం అంటేనే అత్యంత పవిత్రమైన రోజులుగా భక్తులు భక్తి శ్రద్దలను కనబరుస్తారు.ఈ నేపధ్యాంలోనే భక్తులు కార్తిక పుణ ్యస్నానం అచరించేందుకు పాతళగంగలో కిక్కిరిసిపోతుంటారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా భద్రతను,భరోసను కల్పిసూ ్త ఆత్మకూరు డిఎస్పి రామాంజినాయక్ సిబ్బందితో కలసి పాతళగంగ వద్దకు అదివారంనాడు చేరుకోని అక్కడి ఏర్పాట్లును పరిశీలించారు.తదుపరి నీటిలో బోటు మీదా ప్రయాణం చేసి ఏర్పాట్లను భక్తులతో ముచ్చటించారు.అదే విధంగా శ్రీశైలంకు వచ్చిపోయే రాకపోకలకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా సాక్షిగణపతి వద్ద సిబ్బందితో కలసి ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లును చేప్పట్టారు.వాహనాదారులకు పలు సూచనలు చేసారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్కిల్ ఇన్ ్స పేక్టర్ జి.ప్రసాదరావు,సభ్ఇన్స్ పేక్టర్లు,సిబ్బంది పాల్గోన్నారు.

# క్రాస్ రెగ్యులేటర్ నుంచి 15 వేల క్యూసెక్కుల నీటి విడుదల



**పాములపాడు, నవంబర్ 3, ప్రభాతవార్త:**
పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి శ్రీశైలం కుడిగట్టు ప్రధాన కాల్వ ద్వారా భానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ వద్దకు 15 వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది అక్కడి నుండి తెలుగుగంగ కాల్వకు 13 వేల క్యూసెక్కులు, జిఎన్ఎస్ఎస్ కాల్వకు 1000 క్యూసెక్కులు, కెసిసి ఎస్కేఫ్ ఛానల్ కాల్వకు 1000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు తెలుగుగంగ ఏఈ దేవేంద్ర ఆదివారం తెలిపారు. ఇదిలా ఉండగా భానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నుంచి నీటి విడుదలను 27 వేల క్యూసెక్కుల నుంచి 15 వేల క్యూసెక్కులకు తగ్గి ంచారు.

# జిల్లాలో కార్డెన్ సెర్చ్ అపరేషన్.. 39బైకులు 3అటోలు సీజ్

: రౌడీ షటర్లు అనుమానిత ప్రాంతాలు,అనుమానిత వ్యక్తుల ఇల్లలో సోదాలు
: 130లీటర్ల నాటు సారాయి 36మద్యం బాటిల్స్30కేజీ కల్లీ నెయ్యి సీజ్





**నంద్యాల,నవంబరు 3,ప్రభాతవార్త ప్రతినిధి**
నంద్యాల జిల్లాలో యస్‌పి అదిరాజ్ సింగ్ రాణా అదేశాల మేరకు జిల్లాలోని అళ్లగడ్డ, రూరల్ పోలీసు స్టేషన్ పరదిలోని అహోబిలయం, బండి అత్మకూరు పోలీసులు స్టేషన్ పరిదిలోని బోదన్ అవుకు పోలీసు స్టేషన్ పరిదిలోని గడ్డమేకల పల్లె బ్రాహ్మణకోట్కూరుపరదిలోని కోళ్లబావాపురం గ్రామాల్లో పోలీసులు కార్డెన్ సెర ్చ నిర్వహించి 39బైకులు, 3అటోలు, 30కెజీల కల్లీ నెయ్యి, 130లీటర్ల నాటు సారాయి 36మద ్యం బాటిల్స్‌నరు స్వాదీనము చేసుకున్నారు. ఈసందర్భముగాఅనుమానితులు నేర చరిత్ర .గలవారి ఇళ్లలో సోదాలు నిర్వహించా సరైన దృవపత్రాలు లేని సుమారు 39బైకులు 3అటోలు సీజ్ చెయ్యడము జరిగింది. అలాగే 130లీటర్ల నాటు సారాయి, 36 మద్య బాటిల్స్, 30కెజీ కల్లీ నెయ్యి స్వాదీనము చేసుకున్నారు. రౌడీసటర్లు సస్పెక్ట్‌లకు కౌన్సిలింగ్ నిర్వహించారుఅలాగే అనుమానితుల ఇళ్లలో దాడులు నిర్వహించారు. అహోబిలమం బోదనం గడ్డమేకలపల్లె,కోళ్లబావాపురము మొదలగు గ్రామాల్లో ప్రజలతో సమావేషము నిర్వహించారు. గ్రామాల్లో ఎలాంటి అల్లర్లు గొడవలకు పాల్పడకుండా ఐకమత్యములో ఉంటూ సత ప్రవర్థనలో మెగాలని తెలియజేశారు,ఎవరైనా చట్టవ్యతికేక కార్యకలాపాలకు పాల్పడితేకఠిన చ్యలు తీసుకుంటామని పోలీసులు అదికారులు హెచ్చరించారు. అలాగే ఎవరైన చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పల్పడుతుంటే అటువంటి వారి సమాచారాన్ని అందించండి వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పోలీసులు తెలిపారు ఈ కార్యక్రమంలో 5మంది ఇస్పెక్టర్లు, 12మంద్ఞ యస్‌ఐలు, 100మందిపోలీసు సిబ్బంది మరియు క్యూఅర్‌టి పోలీసులు పాల్గొన్నారు.

# మిడుతూరులో మొదలైన సీసీ రోడ్డు పనులు



**మిడుతూరు, నవంబర్03, ప్రభాతవార్త;**
మండలకేంద్రమైన మిడుతూరులోని సాగర్‌రెడ్డి హోటల్ వీధిలో సీసీ రోడ్డు పనులను మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ స్థాయిలో సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వడమేగాకుండా వాటికి సంబంధించిన నిధులు కేటాయించడం జరిగింది. ఇందులో భాగంగా సీసీ రోడ్డు పనులు మొదలయ్యాయి. ఈ కార్యక్రమంలో నాగరాజు, రమణారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

# నేడు పిజిఅర్‌యస్ ద్వారా ప్రజా వినతులు-కలెక్టరు

**నంద్యాల, నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి**
ఈనెల 4వ తేదిన సోమవారము నంద్యాల,పట్టనంలోని కలెక్టరేట్ లోని పిజిఅర్‌యస్ హాల్లో ప్రజా పిర్యాదుల పరిసా ్కర వేదిక కార్యక్రమము ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టరు రాజకుమారి అదివారము ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిసా ్కరానికి ప్రజల నుంచి అర్జిలు స్వీకరించే ప్రక్రియను పబ్లిక్ గ్రీవెన్సి రెడ్రెస్సల్ (పిజిఅర్‌యస్) ద్వారా చేపట్టనున్నట్లుతెలిపారు.ప్రజల నుంచి పిర్యాదులు స్వీకరించే పబ్లిక్ గ్రీవియన్స్ రెడ్రెస్సల సిస్టం కార్యక్రమానికి ఈ నెల 4వ తేదిన ఉదయంయ 9.30 గంటలకు జిల్లా అదికారులందరూ హాజరు కావాలని అమె కోరారుఅలాగే జిల్లాకేంద్రంతో పాటు మండల నియోజక వర్గా డివిజన్ స్థాయిల్లో కూడా ఈకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# హైందవ శంఖారావంకు మొదటగా మద్దతు పలికిన ఎమ్మెల్యే



**ఆదోని,నవంబరు 3,ప్రభాతవార్త**
హైందవ శంఖారావంకు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకిఇ మొదటగా మద్దతు పలికారు. చలో విజయవాడ జనవరి 5,2025న హైందవ శంఖారావం జరుగుతున్న సందర ్భంగా ఆదివారం కర్నూలు నగరంలో జరిగిన వివిధ క్షేత్రాల ముఖ్య కార్యకర్తల సమావేశం(సన్నాహక సమావేశం)లో ఎమ్మెల్యే పార్థసారథి తన మద్దతు తెలియజేశారు.

# ఆర్యవైశ్యులకు ఎప్పుడూ.. అండగా ఉంటాం

-రాష్ట్ర మంత్రి టీజీ భరత్





**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 3, ప్రభాతవార్త:**
కర్నూలు నగర శివారులోని గాయత్రి గోశాలలో జరిగిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం కార్తీక వనభోజన కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, రాజ్యసభ మాజీ సభ్యుల టీజీ వెంకటేష్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ఆర ్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి తమ కుటుంబం నిరంతరం అండగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు గోమాత సేవ చేసేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. గోమాతకు సేవ చేయడం వల్లే తనకు జీవితంలో అంతా మంచి జరుగుతుందని చెప్పారు. తన తండ్రి రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ తనకు జీవితంలో ఎలా ముందుకు సాగాలన్న దానిపై ఒక బాట చూపించారని దానిని అనుసరిస్తున్నానని తెలిపారు. ఆయన చూపిన దారి వల్లే తాను రాజకీయంగా, పారిశ్రామికవేత్తగా విజయవంతంగా కొనసాగుతున్నానని వెల్లడించారు. తన తండ్రి టీజీ వెంకటేష్ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని వాటిని స్ఫూర్తిగా తీసుకొని తాను కూడ ముందుకు సాగుతున్నానని చెప్పారు. ఇందులో భాగంగానే శ్రీనివాసనగర్‌లో ఆలయానికి సంబంధించిన అభివృద్ధి పనులకు రూ.10 లక్షలు, నగరంలోని మార్వాడి సామాజిక వర్గానికి చెందిన పాఠశాలకు లక్షా 50 వేల రూపాయలు తమ టీజీవి గ్రూప్ తరుపున విరాళంగా అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేశ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్యవైశ్యుల ఆత్మగౌరవాన్ని నిలిపేందుకు తనవంతుగా కృషిచేస్తున్నట్లు తెలిపారు. ప్రాచీన కాలం నుండి చాల సామాజిక వర్గాల్లో మతమార్పిడిలు జరిగాయాని కానీ ఆర్యవైశ్య సామాజికవర్గంలో మాత్రమే మతమార్పిడిలు జరగకుండా పద్ధతి ప్రకారం ముందుకు సాగుతున్నారని వెల్లడించారు. 35 సంవత ్సరాల క్రితం కర్నూలు నగరంలో ఆర్యవైశ్యులకు వేధింపులు ఉండేవని కానీ తన జోక్యంతో వాటికి పులిస్టాఫ్ పడిందని చెప్పారు. అలాగే తమకు సంబంధించిన ఆలయాలు ప్రభుత్వ ఆధీనంలో ఉంకుండా ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఉండేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. తన కుమారుడు రాష్ట్రమంత్రి టీజీ భరత్ గతంలో ఆర్యవైశ్యులకు ప్రతే ్యక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆర్యవైశ్యుల హక్కుల సాధన సమితి ద్వారా ప్రయత్నం చేశారని చెప్పారు. ఆర్యవైశ్యులకు ఆత్మగౌరవంతో పాటు వ్యాపారపరంగా ఉద్యోగ అవకాశాల పరంగా తమ వంతు సహకారం అందిస్తామని వెల్లడించారు.కర్నూలు నగరంలో 900 నుంచి 1000 గోమాతలను తీసుకువచ్చి గోశాలలో పోషణ చేస్తున్నారని ఇది రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ఆయన మిత్రులకే సాధ్యమయిందన్నారు. అనంతరం కార్యక్రమం సందర్భంగా నిర ్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి రాష్ట్రమంత్రి టీజీ భరత్ బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త టీజీ శివరాజ్, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య సామాజిక ప్రముఖులు పాల్గొన్నారు.



# నేడు లక్షదీపోత్సవం - పుష్కరిణీ హారతి



**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్03,ప్రభాతవార్త**
కార్తిక మొదటి సోమవారం సందర్బంగా నేడు పుష్కరిణి వద్ద దేవస్థానం లక్షదీపోత్స వం మరియు పుష్కరిణిహారతి నిర్వహిస్తోంది.లోక కల్యాణం కోసం ఈ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

**లక్షదీపోత్స వం:** ఈ దీపోత్స వం కార్యక్రమంలో పుష్కరిణి ప్రాంగణమంతా కూడా దీపాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది.

**పుష్కరిణి హారతి(దశవిధ-హారతులు):** నేటి సాయంత్రం గం.6.30ల నుంది ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లకు మరియు పుష్కరిణికి దశవిధ హారతులు శాస్త్రోక్తంగా ఇవ్వబడుతాయి.కాగా ఈ కార్యక్రమానికి ముందుగా శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్స వమూర్తులను పుష్కరిణి వద్దకు వేంచేబు చేయించి విశేషంగా పూజాదికాలు జరిపించబడుతాయి.అనంతరం శ్రీస్వామి అమ్మవార్లకు, పుష్కరిణికి దశవిధ హారతులను ఇవ్వడం జరుగుతుంది. అనంతరం ఓంకారహారతి, నాగహారతి, త్రిశూలహారతి, నందిహారతి, సింహహారతి,సూర్యహారతి,చంద్రహారతి,కుంభహారతి,నక్షత్రహారతి,కర్పూరహార తి సమర్పించబడుతాయి.

**దశహారతులు - దర్శనఫలం:**
1)-ఓంకారహారతి: పరబ్రహ్మ స్వరూపమైన బీజాక్షరమే ఓంకారం.ఈ ఓంకారహారతిని దర్శించడం వలన కష్టాలన్నీ నివారించబడుతాయి.సకల శుభాలు కలుగుతాయి.
2)-నాగహారతి: ఈ నాగహారతిని దర్శించడం వలన సర్పదోషాలు తొలగిపోతాయి.సంతానం కలుగుతుంది.
3)-త్రిశూలహారతి: ఈ త్రిశూలహారతిని దర్శించడం వలన అపమృత్యువు అంటే అకాలమరణం తొలగిపోతుంది.గ్రహదోషాలు నివారించబడుతాయి.
4)-నందిహారతి: ఈ నందిహారతిని దర్శించడం వలన భయం,దు:ఖము ఉండవు.అనందం,ఉత్సా హం,లబిస్తాయి.
5)-సింహహారతి: ఈ సింహహారతిని దర్శించడం వలన శత్రుబాధలు తొలగుతాయి.మనో ధైర్యం కలుగుతుంది.
6)-సూర్యహారతి: ఈ సూర్యహారతిని దర్శించడం వలన ఆరోగ్యం చేకూరుతుంది.దీర్ఘాయుష్షు లబిస్తుంది.
7)-చంద్రహారతి: ఈ చంద్రహారతి దర్శించడం వలన మనశుద్ధి కలిగి, ఈర్ష్య,అసూయ ద్వేషాలు తొలగిపోతాయి.మానసిక ప్రశాంతత లబిస్తుంది.
8)-కుంభహారతి:-ఈ కుంభహారతిని దర్శించడం వలన కోరుకున్న కోరికలు నెరవేరుతాయి.సంపదల కలుగుతాయి.
9)-నక్షత్రహారతి: ఈ నక్షత్రహారతిని దర్శించడం వలన జాతక దోషాలు తొలగిపోతాయి,చేపట్టిన పనులలో విజయం లబిస్తుంది.
10)-కర్పూరహారతి: ఈ కర్పూరహారతిని దర్శించడం వలన పాపాలన్నీ తొలగిపోతాయి.యజ్ఞఫలంతో పాటు అష్ట ఐశ్వర్యాలు సిద్దిస్తాయి.

# ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

- మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి.వెంకటేష్
- వెల్దుర్తి అమేజాన్ రెస్టారెంట్,రిసార్ట్స్‌ను సందర్శించిన మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి.వెంకటేష్..

**వెల్దుర్తి,నవంబర్3,ప్రభాతవార్త**
ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మాజీ రాజ్యసభ సభ్యులు,బిజెపి నేత,మాజీ మంత్రి టి.జి.వెంకటేష్ అన్నారు.వెల్దుర్తి పట్టణ సమీపంలోని కర్నూలు రోడ్‌లో జాతీయరహదారి ప్రక్కన ఉన్న అమేజాన్ కిచెన్,రెస్టారెంట్,అమేజాన్ రిసార్ట్స్‌ను బిజెపి నేత టి.జి.వెంకటేష్ ఆదివారం సందర్శించారు.ఆయనకు ఏపి ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం జనరల్ సెక్రటరీ ఎ.క్రిష్ణకిరణ్,ఆర్యవైశ్య సంఘం నాయకులు చాటకొండ సత్యంలు సాదరంగా ఆహ్వానించారు.ఆయనకు వారు శాలువతో సన్మానించారు.అనంతరం మాజీ రాజ్యసభసభ్యులు టి.జి.వెంకటేష్ అక్కడి నుంచి బయలుదేరారు.ఆయనతో పాటు ఆర్యవైశ్య మహాసభ కో-ఆర్డినేటర్ ఇల్లూరి లక్ష్మయ్య,మహేష్,అమేజాన్ నిర్వాహకులు ఎ.క్రిష్ణకిరణ్, చాటకొండ సత్యం,మిత్రుడు హార్షవర్దన్ ఆచారి తదితరులు ఉన్నారు.





# ప్రమాదానికి గురి అయిన కార్యకర్తలను ఓదార్చిన మాజీ యంయల్ఎ



**నంద్యాల, నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి**
నంద్యాల పట్టణంలోని దేవనగరులో ప్రమాదానికి గురి అయిన బాషాను మాజీ యంయల్ఎ శిల్పారవిచంద్రకిశోరురెడ్డి అదివారము ఓదార్చారు. పట్టణంలోని దేవనగరులో ఉన్నంటున్న బాషకు కాలు ఫ్యాక్చరు కావడముతో మాజీ యంయల్ఎ శిల్పారవి చంద్ర కిశోరురెడ్డి అయనను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్బము అయన మాట్లాడుతూ ఎవరు అదౌర్య పడాల్సి న అవసరము లేదని రాబోవు కాలం అంతా మనదేఅన్నారు కాస్త ఓర్పు పాటిస్తే కాల చక్రము వేగముగా తిరుగుతుందని వారు చెప్పిన వాటిని చేయ్యలేక పోతున్నారు.ప్రజలు అన్నింటిని గమనిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి కైల్సిలర్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామ్‌కో సిమెంట్ పరిశ్రమలో ప్రమాదవశాత్తూ కార్మికుడు మృతి

**కొలిమిగుండ్ల, నవంబర్3, ప్రభాతవార్త:**
కొలిమిగుండ్ల మండల పరిధిలోని కలువటాల గ్రామం వద్ద ఉన్న రామ్‌కో సిమెంట్ ఫా ్యక్టరీలో ఆదివారం తెల్లవారుజామున దొడ్ల సురేష్ ఆచారి(28) అనే వ్యక్తి ప్రమాదవశాత్తూ మిషన్‌లో పడి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే మైలవరం మండలం దండవాడ గ్రామానికి చెందిన దొడ్ల సురేష్ ఆచారి అసిస్టెంట్ ఫిట్టర్‌గా పనిచేస్తున్నాడు. అయితే విధుల్లో పనిచేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తూ మిషన్‌లో పడి మృతి చెందాడు. కొలిమిగుండ్ల సీఐ రమేష్‌బాబు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# చిన్ననాటి జ్ఞాపకాలతో.. బింగన్న కరువాయే..!

: వర్షాకాలం వచ్చిందంటే పచ్చని ఆకుల మధ్యలో అందమైన బింగన్న
: ప్రపంచంలోనే అత్యంత ప్రాధాన్యత ఉన్న పురుగు పేరే బింగన్న
: బంగారంతో సమానంగా చూసే బింగన్నపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం

**ఆత్మకూరు,నవంబర్02,ప్రభాతవార్త:** చరిత్ర మారుతున్న కొద్ది చిన్ననాటి జ్ఞాపకాలు ఆకాలంలో కలసిపోతునే ఉన్నాయి. బంగారం లాంటి చాయ ఉన్న బింగన్న పురుగు జాతిపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం.. చిన్న వయస్సులో పొలం గట్లపై వర్షాకాలం ముగిసి చలికాలం ప్రారంభమయ్యే సమయంలో పచ్చటి ఆకుల మధ్యలో బింగన్న మెరుస్తూ కంటికి కనిపించేది. ఈ బింగనన్నను దొరికింది అంటే అగ్గి పెట్టెలో దాచిపెట్టుకోని వాటి మెడకు దారం కటి ్ట చిన్నతనంలో పిల్లలు ఆడుకునే వారు. టెక్నాలజి అభివృద్ధి చెందే కొద్ది చరిత్ర ఉన్న బింగన్న పురుగు జాతి అంతరించి పోతుంది. అయితే ఈ జాతిని సంరక్షణ చేయాల్సి న అవసరం ఎంతైన ఉందని చెప్పవచ్చు. ర్యాలా, మొదుగా, తాటి చెట్లపై ఉండే ఈ బింగన్నలు రెండు దశాబ్దాల క్రితం అందరిని ఆశ్చర్య పరిచే విదంగా ప్రజల మధ్యలోనే ఉండేటివి. కాలం మారే కొద్ది ఈ తరంలో బింగన్నలు అంతరించి పోతున్నట్లు మరో సమాచారం. శనివారం చీకటి పడే సమయంలో బింగన్న ప్రభాతవార్తకు ఆకశ్మికంగా దర్శనం ఇచ్చింది. ఈ బింగన్నపై ప్రత్యేక కథనాన్ని పాఠకులకు గుర్తుచేసాం.

